నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | అక్టోబర్ 27. 2024 | www.navatelangana.com

ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఏ స్కీం వచ్చిన సమాచారం ఇవ్వాలి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ మహబూబ్ నగర్

రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు చెందిన ఏ పథకం వచ్చినా స్థానిక ఎమ్మెల్యే ,ఎంపి లకు తప్పకుండా సమాచారం ఇవ్వాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. శనివారం మహబూబ్ నగర్ ఐడిఓసి లో మహబూబ్ నగర్ ఎంపీ డి కె అరుణలి అధ్యక్షతన నిర్వహించిన లిజిల్లా అభివృద్ధి సమన్వయ ,పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా వచ్చే ఎలాంటి పథకాలకు శంకుస్థాపన కార్యక్రమంలో చేస్తున్నా విధిగా సమాచారం అందించాలని ఆయన స్పష్టం చేశారు. ఏదో మా ప్రచారం కోసం మేము చెప్పడం లేదని, ప్రభుత్వం ఇచ్చే స్కీం లు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి ప్రభుత్వ పథకాలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కోసం స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలకు తెలియజేయాలని వారు సూచించారు. రాష్ట్రంలో ఉన్న 65 ఐటిఐ కళాశాల లను రాష్ట్ర ప్రభుత్వం ఎటిసి లుగా అప్ గ్రేడ్ చేసి హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు శంకుస్థాపన చేసి ప్రారంభించారని, ఇక్కడ మహబూబ్ నగర్ లో ఎటిసి గా అప్ గ్రేడ్ అయిన ఐటిఐ కళాశాల ను నేను వెళ్లి చూసిన రోజు కేవలం 9 మాత్రమే అప్లికేషన్స్ వచ్చాయని, నిన్న రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు ఎటిసి సెంటర్ కోసం శంకుస్థాపన చేస్తే వెంటనే 120 అప్లికేషన్స్ వచ్చాయని ఆయన తెలిపారు. అందుకే మనకు వచ్చిన ఏ స్కీం అయినా అది కేంద్రం నుంచి కాని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కాని వచ్చిన వెంటనే మా దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ముద్రా లోన్లు ఎందుకు సరిగ్గా ఇవ్వడం లేదు అని ఆయన ప్రశ్నించారు. ముద్రా స్కీం యొక్క ముఖ్య ఉద్దేశ్యం పూర్తిగా పక్కదారి పడుతున్నాయి అని ఆయన మండిపడ్డారు. ఈ స్కీం పేద మధ్యతరగతి మహిళలకు, వీధి వ్యాపారుల కు ఎలాంటి ఆధారం లేని వారికోసమే ముద్రా స్కీం ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి మరి బ్యాంకు లు ఎందుకు ఈ స్కీం ను విస్మరిస్తున్నారని, మహబూబ్ నగర్ లో ఎంతమందికి ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించాలి

- 29న జరిగే బంద్ కు సహకరించండి
- పలువురు ముస్లిం సంఘాల ప్రతినిధులు



నవతెలంగాణ -మహబూబ్ నగర్

మహ్మద్ ప్రవక్త (స. అస)పై అనుచిత వ్యాఖ్యలను చేస్తున్న వారిని చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు ముస్లిం మతపెద్దలు, సంఘాల ప్రతి నిధులు కోరారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రపంచానికే ఆదర్శమూర్తి అయిన మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలను చేస్తున్న వారిపై ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం సమాజంలో తీవ్రమైన బాధ నెలకొందన్నారు. ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మహారాష్ట్రకు చెందిన రాంగిరి ని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 29న జిల్లా కేంద్రంలో బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆలిండియా సున్ని ఉల్మా మషాయఖ్ బోర్డు ప్రధాన కార్యదర్శి మౌలానా మొహి సిన్ పాషాఖాద్రీ, మిల్లీ మహజ్ చీఫ్ ప్యాట్రన్ . ఖాజా ఫయాజుద్దీన్ అన్వర్ పాషా ,కన్వీనర్లు తఖీ హుస్సేన్, ఖుద్దూస్ బేగ్ ముస్లిం మతపెద్దలు హాఫిక్ ఇలియాజ్, అఫ్రోజ్ షా,హాఫిజ్ ఇంతియాజుర్ రహేమాన్, హాఫిజ్ ఆసిఫ్ పాష , వారిస్ పాషా, సాదిక్ హుస్సేన్, అబ్దుల్లా సున్నీ, అజీజ్ మాదుమ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్.ఏ, ఎస్జీటీ లపై చర్యలు తీసుకోవాలి,

- డీఈఓ తప్పిదాలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలి
- యూఎస్‌పీసీ డిమాండ్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

స్పౌజ్ పాయింట్లను దుర్యోగం చేసిన ఎస్ఏ, ఎస్జీటీ లపై చర్యలు తీసుకో వాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సంఘం కార్యాల యంలో నాయకులు మాట్లాడ ుతూ జిల్లాలో ఇటీవల జరిగిన బదిలీలలో దుర్విని గానికి పాల్పడిన గజిటెడ్ ప్రధానో పాధ్యాయులపై సస్పెన్షన్ వేటు వేయడాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ స్వాగతిస్తుందని, కానీ కొంతమంది ప్రధానోపాధ్యాయులు న్యాయ బద్ధంగా, రూల్స్ ప్రకారం ఆప్షన్స్ ఇచ్చుకున్నా సస్పెన్షన్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. డీఈవో బదిలీలకు ముందే ఆప్షన్స్ పై విచారణ చేసి ఉంటే ప్రధానోపాధ్యాయులు సస్పెన్షన్ కు గురయ్యే వారు కాదని, డి ఈ వో నిర్లక్ష్య వైఖరి వల్లనే విద్యాశాఖ గాడి తప్పుతున్నదని, డీఈఓ గారి పై కూడా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. స్పౌస్ పాయింట్లను వినియోగిం చుకున్న అందరు జిహెచ్ఎం ల ఆప్షన్స్ ను విచారణ చేపట్టాలని,జిహెచ్ఎం లతోపాటు జిల్లాలో కొంతమంది స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జిటి టీచర్లు స్పౌజ్ పాయింట్లను దుర్వినియోగపరచారని తెలిపారు.సరైన ఆప్షన్స్ ఇవ్వకుండా తమకు ఇష్టం వచ్చిన ప్రాంతాలకు వెళ్లారని వారి పైన కూడా చర్యలు తీసుకోవాలని గత నాలుగు నెలలుగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ అనేకమార్లు డీఈవో కి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని తక్షణమే వారిపై కూడా చర్యలు తీసుకొని, భవిష్యత్తులో బదిలీల్లో అక్రమాలు జరగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారిగారి తప్పిదాల వల్ల ముగ్గురు హింది పండిట్లకు నేటి వరకు పోస్టింగ్ ఇవ్వలేదన్నారు.ఈ నెలలో వారికి ఇంక్రిమెంట్లు ఉన్నాయని, ఎక్కడ ఇంక్రిమెంట్ పొందాలో తెలియక అనిశ్చిత పరిస్థితి నెలకొందన్నారు.పదోన్నతులలో కూడా సీనియార్టిలిస్టులలో సక్రమంగా పేర్లు చేర్చకపోవడం వల్ల ప్రమోషన్లు పొందలేకపోయారు, ప్రమోషన్ పొందిన వారు రివర్షన్ కు గురవుతున్నారు, కోర్టుల చుట్టూ తిరుగు తున్నారు. డిఈఓపై సమగ్ర విచారణ చేసి ఉపాధ్యా యుల సమస్యలను పరిష్కరిం చాలన్నారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్ జిల్లా నాయకులు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కే రవి కుమార్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆదిత్య, ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటేశ్వర్లుబీ టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మహిమూద్, ప్రధాన కార్యదర్శి నవీన్ ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయండి :ఎంపీ

నవతెలంగాణ -మహబూబ్‌నగర్

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అమలు అవుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డి.కె.అరుణ అన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా అభివృద్ధి, సమన్వయ మరియు పర్య వేక్షణ కమిటీ (దిశ) సమావేశం మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యులు శ్రీమతి డి.కె.అరుణ అధ్యక్షతన నిర్వహించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా నిధులతో,కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా అమలు జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు సమావేశం లో సమీక్షించారు. ఈ సమావేశం లో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు లోటు పాట్లు ఉంటే సరి చేసుకుని పరిష్కారం పూర్తి స్థాయిలో అమలు జరిగి ప్రజలకు ఉపయోగ పడేలా సమావేశంలో సమీక్షించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.సమావేశంలో మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో విద్యుత్ కార్మికుడు మృతి

నవ తెలంగాణ- మిడ్జిల్

విద్యుత్ షాక్ తో విద్యుత్ కార్మికుడు మృతి చెందిన సంఘటన శనివారం మండల కేంద్రంలో చోటు చేసుకున్నది. ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల మండలం గోప్లాపూర్ గ్రామానికి చెందిన తోకలి చెన్నయ్య మిడ్జిల్ గ్రామం లో పరశురాం అనే వ్యక్తి, కొత్త ఇంటికి కరెంటు పని కోసం వొచ్చి ఎలక్ట్రిసిటీ వర్క్ చేస్తుండగా, అనుకోకుండా విద్యుత్ షాక్ తగలడం తో కింద పడిపోయాడు. వెంటనే గమనించి చికిత్స కోసం జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడు సోదరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలో లక్ష్మారెడ్డి

నవతెలంగాణ- బాలానగర్



బాలానగర్ ఉమ్మడి మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వివిధ నియోజకవర్గాలకు చెందిన ప్రజలు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. శనివారం బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయపల్లి శివారులో మహబూబ్‌నగర్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకలకు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీవిష్ణువర్ధన్ రెడ్డి, రెండు మండలాలకు చెందిన మాజీ ఎంపీపీలు.జడ్పిటిసిలు. సర్పంచులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు అనంతరం మహిళలకు చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు.

తెరవెనుక అక్రమాలు

- బయటపడిన ఫేక్ పట్టాలు
- నలుగురిపై కేసు నమోదు
- 523లో ఎ4గా మాజీ మంత్రి తమ్ముడు శ్రీకాంత్‌గౌడ్

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి. అధికారం ముసుగులో ఇండ్ల స్థలాలు, వ్యవసాయ భూములు, రియల్ వ్యాపారుల దగ్గర సెటిల్‌మెంట్లు ఇలా అనేక వ్యవహారాల్లో బీఆర్ఎస్ నాయకులు, వారి అనుచరులు తలదూర్చినట్టు ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అవినీతి అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగానే ఫేక్ పట్టాలతో ఇండ్లను కట్టబెట్టి డబ్బులు తీసుకున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తమ్ముడు శ్రీకాంత్‌గౌడ్‌పై కేసు నమోదైంది. ఆయన్ని అరెస్టు చేసి శనివారం అచ్చంపేట కోర్టులో హాజరుపర్చగా.. మెజిస్ట్రేట్ రిమాండ్ విధించారు.



నవతెంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పదేండ్ల బీఆర్ఎస్ హయాంలో నల్లమట్టిని సొంత ఆస్తిగా అమ్ముకున్నారు. ప్రాజెక్టు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కోట్ల రూపాయలు తీసుకొని నల్లమట్టిని కొల్లగొట్టారనే అభియోగాలున్నాయి. ముఖ్యంగా నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ఇసుక, మట్టి మైనింగ్ దందాలు అధికంగా జరిగాయి. కాంట్రాక్టర్లు డీపీఆర్‌లో ఉన్న నిబంధనలు పాటించకుండా ఈ అక్రమాలు నడిపారని ప్రతిపక్షాలు అప్పట్లో విమర్శలు చేశాయి. మహబూబ్‌నగర్ నియోజకవర్గ పరిధిలో మాజీ మంత్రి అండదండలతో పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్టు ఆరోపణలున్నాయి. కర్వేనా, ఉద్దండాపూర్ రిజర్వాయర్లకు కోట్ల రూపాయల విలువ చేసే మట్టిని తరలించారు. ఇదంతా ప్రజాప్రతినిధుల అండ దండలతోనే జరిగిందన్న విమర్శలు వచ్చాయి. మహబూబ్‌నగర్ శివారులోని క్రిష్టియన్‌పల్లి సమీపంలో ఉండే 523 సర్వేనంబర్‌లో మాజీ మంత్రి తమ్ముడు శ్రీకాంత్‌గౌడ్ నకిలీ పట్టాలు తయారు చేసి డబ్బులు తీసుకుని కొందరికి అందజేశారనే ఆరోపణలు వచ్చాయి. ఆయనతో పాటు రాయుడు, రాజు, నారాయణరెడ్డి, దేవ ఫేక్ పట్టాల తయారీలో ఉన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ ఫేక్ పట్టాల వ్యవహారం బయట పెట్టారు. బాధితుల చేత ఫిర్యాదులు తీసుకొని కేసు నమోదు చేశారు.

నాలుగు నెలలుగా తప్పించుకొని తిరుగుతూ..

మాజీ మంత్రి డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్ తమ్ముడు శ్రీకాంత్ గౌడ్‌పై ఫేక్ పట్టాల కేసు పెడుతున్నారన్న సమాచారం అందడంతో నిందితులు నాలుగు నెలలుగా పోలీసులను తప్పించుకొని తిరిగారు. మీడియాలో ఈ విషయంపై అనేక కథనాలు వచ్చాయి. పోలీసుల గాలింపు అధికం కావడంతో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తమ్ముడు శ్రీకాంత్‌గౌడ్‌ను స్వయంగా తీసుకొచ్చి శుక్రవారం మహబూబ్‌నగర్ రూరల్ పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట కోర్టులో పోలీసులు హాజరు పరిచారు.

సంతోషం వ్యక్తం చేస్తున్న బాధితులు

శ్రీకాంత్‌గౌడ్‌ను అరెస్టు చేయడంతో ఆయన చేతిలో మోసపోయిన వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో సెటిల్‌మెంట్లు చేసి అనేక మంది దగ్గర డబ్బులు డిమాండ్ చేశారన్న ఆరోపణలున్నాయి. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారుల దగ్గర మామూళ్లు సైతం వసూలు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలోని ఓ వికలాంగుడిని పిలిచి డబ్బులు ఇవ్వకపోతే ఇష్టమొచ్చినట్టు కొట్టి.. అక్రమంగా భూమి పట్టా చేయాలని డిమాండ్ చేసిన ఘటన చర్చనీయాంశం అయింది.

రిమాండ్‌కు తరలించాం : పోలీసులు

మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తమ్ముడు శ్రీకాంత్‌గౌడ్‌పై ఐపీసీ సెక్షన్ 505-2024 కింద 420, 409,406,420,467,468,471,474 కేసులు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. రెవెన్యూ స్టాంపులు, నకిలీ ప్లాటు పట్టాలు, బీఎండబ్ల్యూ కారు స్వాధీనం చేసుకున్నామన్నారు. చాలా కాలంగా శ్రీకాంత్ గౌడ్ పరారీలో ఉన్నాడని, బెయిల్ కోసం హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్లినా మంజూరు కాలేదని చెప్పారు.

బాధితులు సాక్షాదారాలతో వస్తే న్యాయం చేస్తాం : డీఎస్పీ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ క్రిస్టియన్ పల్లి ఆదర్శ నగర్ కాలనీ సర్వే నెంబర్ 523 ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలం కోసం దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోయిన వాళ్ళు సాక్షాదారాలతో వస్తే వాళ్లకు న్యాయం చేస్తామని మహబూబ్ నగర్ డి ఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు.దొంగ పట్టాల కేసులో ఎ 4 నిందుతునిగా ఉన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తమ్ముడు శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్ లో పోలీసులకు లొంగిపోవడం జరిగింది. శనివారం ఆయన్ని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం కోసం అచ్చంపేటకు కోర్టుకు తీసుకెలుతున్న సందర్భంగా డిఎస్పీ మీడియతో మాట్లాడుతూ....523 సర్వే నెంబర్ లో దొంగ పట్టాలు తయారు చేసి అమ్ముకున్న అంశం మీద అర్బన్ తహసీల్దార్ తేదీ 02.09.2024 నాడు పిర్యాదు చేయడం జరిగింది. కేసు విచారణలో ఎ 1 రాయుడు, ఎ 2 దేవా, ఎ 3 మునగాల శెట్టి మోజెష్ అలియాస్ రాజు లను తేదీ 12.09.2024 నాడు అరెస్ట్ చేసి విచారించడం జరిగింది అని ఆ సందర్భంగా వాళ్ళు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తమ్ముడు శ్రీకాంత్ గౌడ్ తో కలిసి నేరం చేశామని ఒప్పుకోవడం తో ఎ4 నిందితుడిగా ఉన్న శ్రీకాంత్ గౌడ్ నాటి నుండి పరారీలో ఉండటం జరిగిందన్నారు.శుక్రవారం ఆయన లొంగి పోవడం తో శనివారం మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్ కు పంపడం జరిగిందని తెలి పారు. కేసులో ఇంకా పూర్తి వివరాలు తెలుసుకోవడం కోసం అవసరం ఐతే పోలీస్ కష్టడికి కోరడం జరుగుతుంది అని ఆయన స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ ఇన్చార్జి జడ్జిగా అచ్చంపేట కోర్టు జడ్జి ఉండడంతో అక్కడికి శ్రీకాంత్ గౌడ్ ని తరలించి హాజరుపరచగా 14 రోజుల పాటు రిమాండ్ కు విధించినట్లు తెలిసింది. సమావేశంలో సిఐగాంధీ నాయక్,ఎస్సై విజయకుమార్ పాల్గొన్నారు.

ఒకే దేశం ఒకే ఎన్నిక మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిద్దాం:సీపీఐ(ఎం)



నవతెలంగాణ- జడ్చర్ల

ఒకే దేశం ఒకే ఎన్నిక మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకిద్దాం సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఏ రాములు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కిలేగోపాల్, జిల్లా కమిటీ నాయకులు దీప్లా నాయక్ అన్నారు. జడ్చర్ల కేంద్రంలో దీప్లా నాయక్ ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక మోడీ ప్రభుత్వ ప్రతిపాదనపై రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ పార్లమెంట్ ,రాష్ట్ర ఎమ్మెల్యే ,స్థానిక సంస్థలకు ఏకకాలంలో ఎన్ని కలు జరగాలన్న రామ్నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సును కేంద్ర క్యాబినెట్ ఇటీవల ఆమోదించింది, ఇందులో ఆశ్చర్యపడాల్సిందేమీ లేదన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక జమిలి ఎన్నికలు అన్నది ఆర్ఎస్ఎస్ బీజేపీల మాసపత్రిక ఒకే నాయకుడు సారధ్యంలో ఉండాలనేదే వాళ్ల కోరికలని, ఆ వ్యవస్థ ఏర్పాటు చేయాలనేది వారు కోరుకుంటుందన్నారు. ఒకే దేశం ఒకే మతం, ఒకే భాష ,ఒకే సంస్కృతి, ఒకే నాయకుడు అన్న నినాదానికి ఇది కొనసాగింపులని తెలిపారు. జమిలి ఎన్నికలను అమలు జరిపితే రాజ్యాంగం యొక్క రెండు మౌలిక పునాదులైన ప్రజాస్వామ్యంసామ్యక్య విధానాలు దెబ్బతింటయన్నారు. రాజ్యాంగం యొక్క మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదన్నారు. కేశవానంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన్నారు.అయినప్పటికీ ప్రధాని ఉద్దేశపూర్వకంగా 2014లో అధికారం లోకి వచ్చి నప్పటి నుండి ఈ ఆలోచనను ముందుకు తీసుకు వస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పంచా యతీలు మున్సి పాలిటీలు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని ప్రతిపాదనతో సమాఖ్య విధానంపై దాడి మరింత స్పష్టం అవుతుందని ఇది ఒక పగతో కూడిన కేంద్రీకరణ నిర్ణయాలు చేసే అధికార స్థానిక సమస్యలకు కేంద్రీకరించాలన్న మౌలిక ఉద్దేశానికి ఇది విరుద్ధమన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటి జన్ నైముద్దీన్ ఎంబి బాలకృష్ణ నడిమింటి శ్రీనివాస్, బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ యాదవ్, పోలే జగన్, తెలుగు సత్తయ్య, దీప్లా నాయక్, జహంగీర్ పాషా, లోకేష్‌నాయక్, బాలు,ఆర్ నర్సింలు కొంగలినాగరాజు, భీమ్రాజ్ పాల్గొన్నారు

పెండింగ్ ఉపకార వేతనాలు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్
- మండల కేంద్రాల్లో ధర్నా
- మెస్ చార్జీలు పెంచాలి
- రాజాపూర్ మండల కేంద్రంలో నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల రూపాయలను తక్షణమే విడుదల చేయాలంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జడ్చర్ల మండల ఎంఆర్ఓ కార్యాలయం ముందు నిరసన చేసి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు రమేష్ మండల కార్యదర్శి అశోక్, గణేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కేశవులు, కార్యదర్శి మధుసూదన్ రెడ్డిలు అన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మండల కేంద్రంలో తాహసీల్దార్ కార్యాల యం ముందు నిరసన చేశారు. అనంతరం తాహ సీల్దార్ తిరుపతయ్యకు వినతి పత్రం అంద జేశారు. కార్యక్రమంలో కృష్ణ,తిరుపతి,వేణు, చిన్న కేశవులు,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : పెండింగ్లో ఉన్నటువంటి







ఫీజు రియంబర్స్ మెంట్స్ ను స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మూసపేట, అడ్డాకుల,భూత్పూర్ మండల కేంద్రాలలో ధర్నాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్,నందు, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

అడ్డాకులలో.. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ **అడ్డాకులలో.** కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి నిరసన నిర్వహించారు అనంతరం విద్య రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిప్యూటీ ఎమ్మార్వో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్ పాల్గొన్నారు.

బాలానగర్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్స్





విడుదల చేయాలని బాలానగర్ మండల అధ్యక్షులు అశోక్ ఆధ్వర్యంలో బాలానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ గా వెళ్లి స్థానిక కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ చారీ, నాయకులు ఆనంద్, పవన్, గణేష్, ఆరిఫ్, రవినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ :రాజాపూర్ రాజాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మార్వో గారికి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ రాజపూర్ మండలం ఏర్పడి మూడు సంవత్సరాల గడుస్తున్న ఇప్పటివరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. గతంలో ఉన్న టిఆర్ఎస్ నాయకులు జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అశోక్ రమేష్ మహేష్ పాల్గొన్నారు.

గండీడ్ :ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గండీడ్ మండల కేంద్రంలో శనివారం మండల కార్యదర్శి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి,తహసీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించారు.స్కాలర్ షిప్ ఫీజు రియాంబర్స్ మెంట్ విడుదల చేయాలని డిప్యూటీ తహసీల్దార్ కు వినతి పత్రం అందిం చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కేశవులు, నాయకులు.కృష్ణ,తిరుపతి,వేణు,చిన్న కేశవులు ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికులను పర్మినెంట్ చెయాలి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గ్రామ పంచాయిత కార్మికులను పర్మినెంట్ చేయాలని,48 గంటల దీక్ష చేపడుతున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. శనివారం సీఐటీయూ జిల్లా కార్యాల యంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సమా వేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారంగా కేటగిరీల వారిగా వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. కారోబార్ ,బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కై పంచాయతీ ఉద్యోగ కార్మికుల గుర్తించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు 48 గంటలు నవంబర్ 5, 6 తేదీల్లో ఇందిరాపార్కులో సామూహిక నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా కార్యదర్శి ఎం వెంకటేష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ ,నాగయ్య, హనుమంతు, రాములు, శ్రీనివాస్ నాగరాజు ,కృష్ణయ్య, వెంకటమ్మ ,యాదమ్మ, జంగయ్య , నాగన్న చంద్రకళ పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులతో రైల్వే ఖాళీలను భర్తీ తగదు

- నోటిఫికేషన్ల ద్వారా రైల్వే ఖాళీలను భర్తీ చేయాలి
- డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ భానుప్రసాద్

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



రైల్వేలో ఖాళీగా ఉన్న ఉద్యో గులను అన్నిటిని కాంట్రాక్ట్ పద్ధతిలో విశ్రాంత ఉద్యో గులకు కేటాయించడం సరికాదని ప్రకటన ద్వారా నియామకాల నోటిఫికేషన్ వేసి నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ మహబూబ్ నగర్ జిల్లా కన్వీనర్ భాను ప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం మహబూబ్ నగర్ రైల్వే స్టేషన్ ముందు ప్లే కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారాల్లోకి వచ్చిన తర్వాత రైల్వే ఉద్యోగులను ఏ ఒక్కటి నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయలేదని మండిపడ్డారు.తక్షణమే ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ వేసి నిరుద్యోగులందరికీ ఉద్యోగలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రఘుపతి, సంతోష్ నాయక్,భూపతి, విజయ్, రాములు తదితరులు పాల్గొన్నారు

మేకలను పీక్కు తిన్న ఊరకుక్కలు

నవతెలంగాణ- నవాబ్ పేట



నవాబ్ పేట మండల పరిధిలోని లోకిరేవు గ్రామానికి చెందిన నీరటి వెంకటయ్య సంబం ధించిన పది మేకలను ఊర్లో ఉన్న ఊరకుక్కలు పీక్కు తిన్న సంఘటన ఆ కుటుంబ సభ్యులకు తీవ్ర శోకాన్ని మిగిల్చింది .వెంకటయ్య ఇంటి ముందు మేకల దొడ్డిలో ఉంచి తన వ్యక్తిగత పనుల కోసం బయటికి వెళ్లినప్పుడు.ఎవరూ లేని సమయంలో పసిగట్టిన ఊరకుక్కలు 20-30 కి పైగా మూకుమ్మడిగా ఆ దొడ్డిలో ఉన్న మేకలపై దాడి చేసి పీక్కు తిన్నాయని యజమాని వెంకటయ్య తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు.ఈ విషయంపై యజమాని వెంకటయ్య తహశీల్దార్ శ్రీనివాసులును సంప్రదించి జరిగిన నష్టానికి ప్రభుత్వం నుంచి ఆదుకోవాలని కోరారు.

క్రీడలతో మానసికోల్లాసం :ఎస్సై రాణి



నవతెలంగాణ -వీపనగండ్ల

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని ఎస్సై రాణి అన్నారు. దీపావళి గంగమ్మ పండుగ సందర్భంగా మండల కేంద్రంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు ధారా సింగ్, మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు మల్లయ్య యాదవ్, ఉపాధ్యాయుడు గంగన్న సహకారంతో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శనివారం ఎస్సై రాణి, ధారసింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శరీర దారుఢ్యాన్ని పెంచుతాయన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపోటములకు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 30 టీంలు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు మాజీ అధ్యక్షుడు మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ గిరిధర్‌ను కలిసిన ప్రేమ్ టైలర్స్ మన్యం

నవతెలంగాణ-వనపర్తి రూరల్



ఎస్పీ రావుల గిరిధర్‌ను శనివారం జిల్లా కేంద్రానికి చెదిన ప్రేమ్ టైలర్స్ గనమోని మన్యం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన తన కూతురు గీసిన ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి రక్షణ కల్పిస్తున్న రక్షణ దళం ఛాయ చిత్రాలను బహూకరించాడు. అనంతరం ఆయన చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలు, పర్యావరణ పరిక్షణ కోసం బట్ట బ్యాగులు పంపిణీ గురించి ఎస్పీకి వివరించారు. గతంలో వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి పూర్వకాలంలో వాడే వస్తువులను ఉపయోగిస్తే బాగుంటుందని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మన్యంను అభినందించి సేవాగుణం చాలా గొప్పదని భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి

• సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ



మహాసభల లోగో ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

సీపీఎం జిల్లా మూడో మహాసభల సందర్భంగా వచ్చే నెల 10వ తేదీన వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభను జయ ప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ పిలుపు నిచ్చారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవంబర్ 10,11వ తేదీల్లో వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహించనున్న జిల్లా మూడవ మహాసభల లోగో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 10వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో జిల్లాలో ప్రజలు, కార్మికులు, రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యవసరాల ధరలు విపరీతంగా పెంచుతోందని దీంతో సామాన్య ప్రజానీకం తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారన్నారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పిం చేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటి వరకు చేయడం లేదని, రైతు భరోసా కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్య లు పుట్ట ఆంజనేయులు, బాల్‌రెడ్డి, జి.ఎస్ గోపి, మేకల ఆంజనేయులు, జిల్లా నాయకులు ఎం.రాజు, ఎస్.రాజు, రమేష్, అజయ్, సాయి లీల తదతరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్

వెంటనే విడుదల చేయాలి

• ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నవతెలంగాణ- మదనాపురం

పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజురీయంబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం కొత్తకోట తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ వెంకటేశ్వర్లుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మొగిలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురియంబర్స్మెంట్‌ను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుం దన్నారు. దీంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద వర్గాల విద్యార్థులు ఉన్నత చదు వులకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చాల మంది పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువు లకు ఉపకార వేతనాలపైన ఆధారపడుతున్నారన్నారు. గత ఆరేళ్లుగా బకాయిలు విడుదల చేయక పోవడంతో ప్రైవే ట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్నాయన్నారు. ప్రభుత్వం త్వరలో విడుదల చేస్తామనడమే తప్పా క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని విమర్శించారు. వెంటనే ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని లేకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కొత్తకోట మండల అధ్యక్షుడు రాజవర్ధన్, మండల కమిటీ నాయకులు భాను, భరత్, ఆఫ్రిద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-పెబ్బేరు

రైతును రాజును చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆంఎస్ పట్టణ అధ్యక్షుడు దిలీప్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం పెబ్బేరు పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు సమస్యలపై వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 29న నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతు పక్షపాతి అయిన కేసీఆర్ ప్రభుత్వం హయాంలో వ్యవసాయం పండుగల సాగిందని, రైతు రాజులగాకొనసాగేవారని గుర్తు చేశారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాని తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కర్రెస్వామి, మాజీ ఎంపీటీసీలు ఐజిక్, సురేష్ బాబు, రాజశేఖర్, విశ్వరూపం, మజీద్, అఖిల్‌చారీ, నరేష్, సంతోషకుమార్, డి.శ్రీనివాసులు, శేఖర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే జీఎంఆర్



నవతెలంగాణ-మదనాపురం

తమ కూతురు గుండె ఆపరేషన్ కోసం ఆదుకున్న ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే జీ. మధుసూదన్‌రెడ్డి అన్ని మదనాపురం మండల కేంద్రానికి చెందిన కృష్ణ, లత దంపతులు అన్నారు. శనివారం వారు కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శితో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్‌ను తన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కూతురు చారిక గుండె ఆపరేషన్ కోసం ఎమ్మెల్యే సీఎం సహాయనిధి ద్వారా రూ.4.10 లక్షల ఎల్ఓసీ అందజేయడంతో నిమ్స్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ, మండల కోశాధికారి శేఖర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మహేష్ కుమార్, నాయకులు కోటేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఎన్ఆర్‌సీలో నిర్దిష్టమైన విధానం అమలు చేయాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి
• మాతా శిశు సంరక్షణ కేంద్రం ఆకస్మిక తనిఖీ



మాతా శిశు సంరక్షణ కేంద్రం సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ సురభి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

వయస్సుకు తగ్గ ఎత్తు, బరువులేని పిల్లల వైద్యం కోసం ఏర్పాటు చేసిన ఎన్ఆర్‌సీలో నిర్దిష్టమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానం అమలు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన వనపర్తి మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని స్యామ్ మ్యామ్ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వయస్సుకు తగ్గ ఎత్తు, బరువు లేకుండా ఉండటానికి గల కారణాలు తెలుసుకొని చికిత్సతో పాటు అక్కడే పౌష్టికాహారం అందించి ఆరోగ్యం చేకూర్చేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేసిన ఎన్ఆర్‌సి. కేంద్రంలో పూర్తిస్థాయి ఫలితాలు సాధించాలని వైద్యులను ఆదేశించారు. జిల్లాలో దాదాపు 200 వరకు స్యామ్, మ్యామ్ పిల్లలు ఉన్నట్లు స్త్రీ శిశు సంక్షేమ శాఖ గుర్తించిందని వారిని ఎన్ఆర్‌సి కేంద్రానికి రప్పించి రక్త పరీక్షల ద్వారా వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు లేక పోవడానికి గల కారణాలను తెలుసుకొని సరైన వైద్యం అందించడంతో పాటు అక్కడే పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఇక్కడ ఉన్న వైద్య సిబ్బందితో పాటు ఒక అంగన్వాడీ కార్యకర్త, హెల్పర్, ఆశా వర్కర్‌ను అందుబాటులో ఉంచే విధంగా చూడాలని సూచించారు. ఇప్పటి వరకు ఎంతమంది పిల్లలను తీసుకు వచ్చారు, వారి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంది బరువు పెరిగారా అనే విషయంపై ఆయన ఆరా తీశారు. అదేవిధంగా నిబంధనల మేరకు పిల్లల వెంట వచ్చే తల్లికి రోజుకు కొంత డబ్బు చెల్లించాలని సూచించారు. పిల్లల ఆరోగ్య సంరక్షణపై తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించాలని సూచిం చారు. అనంతరం పక్కనే కొత్తగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని పరిశీలించారు. క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టరు, వైద్య ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. లేబర్ శాతం పెంచా లని డిసెంబర్ చివరి నాటికి నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలని ఆదేశించారు. మాతా శిశు కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న సిటీ స్కాన్ యూనిట్‌ను వెంటనే ప్రభుత్వ వైద్య శాఖకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సిటీ స్కాన్ అవసరం ఉన్న వారు బయట డబ్బులు వెచ్చించి చేయించుకోవాల్సి వస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం కలక్టర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా అన్ని వార్డులు తిరుగుతూ రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి శస్త్ర చికిత్స నిమిత్తం ఏర్పాటు చేస్తున్న ఆపరేషన్ థియేటర్ గది మరమ్మతు పనులను పరిశీలించారు. నవంబర్ 4వ తేది వరకు ఆపరేషన్ థియేటర్ పూర్తి కావాలని ఆదేశించారు. ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం పైఅంతస్తులో ఉన్నందున రోగులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అందువల్ల రోగులను తరలించడానికి అవ సరమైన లిఫ్ట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వా లని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం, సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయ చంద్ర మోహన్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.సాయినాథ్ రెడ్డి, డా.పరిమళ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రంగారావు, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, టీఎస్ఎం ఐడీసీ కార్యనిర్వాహక ఇంజనీరు జైపాల్ రెడ్డి, డీఈఏఈ లు ఉన్నారు .

చిన్నపిల్లల వైద్య శిబిరం సందర్శన

వనపర్తి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివరం హృదయ ఫౌం డేషన్ హైదరాబాద్ హృదయ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ ఆదర్శ సురభి, అదనపు కలెక్టర్ సంచి త్ గంగ్వార్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా లో ఆరోగ్యవంతులైన యువతను తయారు చేసేందుకు రాష్ట్రీయ బాల్ స్వస్థ కార్యక్రమం ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. శిబిరంలో స్టార్ హాస్పిటల్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సుమన్ బ్యాస్ చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 84 మంది చిన్నారులను పరీక్షించగా 11 మంది కి శస్త్ర చికిత్స అవసరం కాగ మరో 13 మంది చిన్నారులకు వైద్య సేవలు అవసర మని వైద్యులు తెలిపారన్నారు. శాస్త్ర చికిత్స సైతం ఆరోగ్యశ్రీ కింద హైదరాబాద్ లో ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని చిన్నారులను ఆరోగ్య వంతులను చేసేందుకు ఆర్బీఎస్కే ద్వారా అనేక కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జయచంద్రమోహన్, ప్రోగ్రాం ఆఫీసర్ పరిమళ, డాక్టర్ సాయినాథ్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పుట్టపాకల మహేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలకు మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ సురభి అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీరాజ్ శాఖ, ఈడబ్ల్యుఐడీసీ, అధికారులతో సమీక్ష నిర్వ హించారు, ఈ సందర్భంగామాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదల వల్ల దెబ్బతిన్న రహదారులకు పంచాయతీరాజ్ రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో వేగంగా మరమ్మతులు చేయాలని సూచించారు. రోడ్ల మరమ్మతుల విషయంలో ఆలసత్వం వహించరాదన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ బడుల్లో పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు త్వరితగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ కార్య నిర్వాక ఇంజనీర్ మల్లయ్య, ఈ డబ్ల్యూ ఐడిసిడి ఈ వెంకట్ రెడ్డి, ప్రణాళిక అధికారి, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలి

ఎస్పీ రావుల గిరిధర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ గిరిధర్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

కోర్టు కేసుల్లో నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఎస్పీ రావుల గిరిధర్ సిబ్బందికి సూచించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో కోర్టు డ్యూటీ కానిస్టేబుల్స్‌తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోర్టు కేసుల్లో శిక్షల శాతాన్ని పెంచేలా చూడాలన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష పడేలా చేయడం వల్ల ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం, గౌరవం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన కోర్టు కానిస్టేబుల్స్‌తో శిక్షల అమలు, పెండింగ్ కేసులకు సంబంధించిన వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కోర్టు అధికారులు సమన్వయంతో పని చేయాలని సాక్షులను, నిందితులను, బాధితులను సమయానికి కోర్టులో హాజరు పరచాలన్నారు. నేరస్తులకు శిక్షలు పడేలా పని చేయడంలో సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారితో పాటు కోర్టు డ్యూటీ సిబ్బంది బాధ్యత అన్నారు. కోర్టు కేసుల్లో నిందితులకు శిక్షలు పడ్డప్పుడే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. కేసులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నరేష్ ,స్పెషల్ బ్రాంచి ఎస్సై శివకుమార్ , డీసీఆర్బీ ఎస్సై రవి ప్రకాష్, జిల్లా కోర్టు లైసెన్ హెడ్ కానిస్టేబుల్ సత్యం, జిల్లాలోని పోలీస్ కానిస్టేబుల్, కోర్టు డ్యూటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే జీఎంఆర్



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

నవతెలంగాణ -మదనపురం

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనపురం మండలం రామన్ పాడ్ గ్రామంలో శనివారం ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు ఖాతాల్లో పడతాయన్నారు. సన్న వడ్లకు 500 అదనపు బోనస్ అందించనున్నారని, ఏవన్ గ్రేడ్ క్వింటాలుకు రూ.2,320 , సన్న వడ్లకు రూ.2,820 మద్దతు ధర ఉంటుందని తెలిపారు. పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మాలని, దళారులకు విక్రయించకుండా ఉండాలని సూచించారు. ఎక్కడైనా అధికారులు, సిబ్బంది తప్పిదంతో రైతులు ఇబ్బందులు పడినా, బిల్లుల చెల్లింపులో జాప్యం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ ప్రశాంత్, వైస్ చైర్మన్ కాగితాల తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు గజ్జల నాగన్న, ప్రధాన కార్యదర్శి జగదీష్, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, అంజద్,శ్రీదర్ రెడ్డి ,మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు రేణుక, నాయకులు,రైతులు,మహిళా సంఘాల సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగట్టు మైసమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామ శివారులోని ఎర్రగట్టు మైసమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

బాల్యవివాహాలపై అవగాహన సదస్సు



నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ జూనియర్ కళాశాలలో శనివారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం, డీహెచ్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో బాల్యవివాహాలపై అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ హాజరై మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు అక్టోబర్ చివరి వారం చైల్డ్ మ్యారేజ్ ప్రి వెన్షన్ ప్రకటించి వనపర్తి జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలలఅవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని వనపర్తి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడంలో భాగంగా 18 సంవత్సరాల నిండని అమ్మాయికి 21 సంవత్సరాలు నిండిన అబ్బాయి కి పెళ్లి చేయడం వల్ల వారి శరీరంలో వచ్చే మార్పులపై అవగాహన కలిగి ఉండాలని అదేవిధంగా జీవితంలో స్థిరపడటానికి బాల్య వివాలనేది అడ్డంకిగా మారుతుందన్నారు. ఎవరైనా బాల్యవివాలపై ఒత్తిడి తెచ్చి నట్లయితే హెల్ప్‌లైన్ నెంబర్1098ను సంప్రదించాలని తెలిపారు. అనంతరం సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ భారతి, జ్యోతి, నాగలక్ష్మి, డిఏజి డబ్ల్యూ స్టాఫ్, శ్రీవాణి ,సలోమి ,డీసీసీ స్టాఫ్ నరేందర్, స్వరూప కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మండల బాలల పరిరక్షణ కమిటీ సమావేశం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎస్సై నరేందర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాల బాలికలను ఎవరిని పనిలోకి పెట్టుకోకూడదన్నారు. బాలికలపై ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని బాలికలు 18 సంవత్సరాలు పైబడి, యువకులకు 21 సంవత్సరాలు పైబడ్డాక పెళ్లిల్లు చేయాలన్నారు. లేకుంటే రెండు సంవత్సరాలు జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు విజయ్‌కుమార్, ఎంపీడీవో సుజాత, ఎంపీఓ శ్రీరామ్ రెడ్డి, ఎమ్మార్వో షేక్ చాంద్ పాషా, ఎంఈఓ బాలరాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించండి

నవతెలంగాణ -ఆత్మకూరు

రైతుల సమస్యలను పరిష్కరించాలంటూ అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో శనివారం అమరచింత తాసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ నాయకులు కే రాజన్న, సి.రాజు, వెంకటన్న, తదితరులు పాల్గొన్నారు.

మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి మద్దిలేటి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 27న నాగర్ కర్నూల్ లో తలపెట్టిన మాలల ఆత్మగౌరవ సభకు అత్యధికంగా మాలలు హాజరుకావాలని ఆయన అన్నారు. మాలలంతా ఏకమై తమ ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పే విధంగా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సభాస్థలిని పరిశీలించిన మాజీ మంత్రి



స్థలాన్ని పరిశీలిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 29న జరిగే రైతాంగ ప్రజా నిరసన సదస్సు కోసం పాలకేంద్రం వద్ద గల ఖాళీ స్థలాన్ని శనివారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నాయకులకు పలు సూచనలు చేశారు. సభ నిర్వహించేందుకు అన్ని అనుమతులు తీసుకోవాలని, నిరసన కార్యక్రమానికి వచ్చే రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మంచి నీటి వసతి, భోజన సదుపాయాలు కల్పించాలని నాయకులకు సూచించారు. అనంతరం సభాస్థలికి సంబంధించిన స్టేజి, భోజన స్థలం పార్కింగ్ దగ్గర ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాల గురించి ఆయన వివరించారు. ఈ సభకు మాజీ మంత్రి టీ.హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొంటారని కావున రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్స రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, నందిమల్ల అశోక్, తిరుమల్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పాఠశాల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-పెబ్బేరు



విద్యార్థుల ప్రగతిని పరిశీలిస్తున్న ఎంఈఓ

పెబ్బేరు మండలంలో బునియాదిపురం ఎంపీపీఎస్ పాఠశాలను మండల విద్యాధికారి ఎస్.జ యరాములు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ప్రగతిని పరిశీలించి ఎఫ్ఎల్ఎన్ రికార్డులు, ఎండీఎం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగశేషు, ఉపాధ్యాయులు డి.దయానంద్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని సంగినేని పల్లి గ్రామానికి చెందిన సగణముని కృష్ణయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గత రెండు సంవత్సరాల క్రితం కృష్ణయ్య ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించాడు. శనివారం ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ వనపర్తి బ్రాంచ్ మేనేజర్ దిలీప్ కుమార్ మృతుడి భార్య కాశమ్మకు రూ.2.75 లక్షల బీమా చెక్కు అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీమా చేయించడం వల్ల ఆపద సమయాల్లో కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఇన్సూరెన్స్ అడ్వైజర్ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ మౌలాలి, గ్రామస్తులు శ్యాం సుందర్ రెడ్డి, మోహన్‌గౌడ్, శ్రీని వాసులు , రాముడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
3
ఆదివారం | అక్టోబర్ 27, 2024 | www.navatelangana.com

శ్రీకాంత్ గౌడ్‌ను అచ్చంపేట కోర్టులో హాజరుపరిచిన పోలీసులు



నవతెలంగాణ-అచ్చంపేట

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూమిని తప్పుడు కాగితాలు సృష్టించి ప్లాట్లు విక్రయించారని ఆరోపనలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సోదరుడు శ్రీకాంత్ గౌడ్ శనివారం అచ్చంపేట మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. ఎఫ్ఐఆర్ కాగితాలను పరిశీలించిన మెజిస్ట్రేట్ శ్రీకాంత్ గౌడ్‌కు 15రోజులు రిమాండ్ విధించారు. పోలీసులు మహబూబ్‌నగర్ జైలుకు తరలించారు. శ్రీకాంత్ గౌడ్‌ను అచ్చంపేట కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు కోర్టు ఆవరణలోకి తరలివచ్చారు.

రైతుల పొలాల్లోకి వెళ్లకుండా కంపచెట్లు



నవతెలంగాణ-వంగూరు

మండలంలోని జాజాల గ్రామంలో కాలువ కింది పొలాలకు వెళ్లకుండా దారికి అడ్డంగా కంపచెట్లు ఉండడంతో రైతులే స్వయంగా ముందుకు వచ్చి కంపచెట్లు తీసే కార్యక్రమాన్ని చేపట్టామని సీఐటీయూ నాయకులు జీలకర్ర పరుశరాములు రైతు కిష్టారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటు వెళ్లే రోడ్డు పనులకు ప్రభుత్వ పరంగా ఇలాంటి మరమ్మతులు చేపట్టలేదని రైతులను అందరం కలిసి తామే డబ్బులు జమ చేసుకొని కంపచెట్లు తొలగిస్తున్నామని తెలిపారు. ఉపాధి కూలీల ద్వారా లేక ప్రభుత్వం తరఫున ఈ కంపచెట్లు తీసేయాలని రైతులు కోరారు. కార్యక్రమంలో రైతులు కొండల్‌రెడ్డి, పులిజాల నాగరాజు, వీరయ్య, హుస్సేన్, మహేష్ ఉన్నారు.

వ్యవసాయ కమిషన్ మెంబర్‌కు సన్మానం



నవతెలంగాణ-వంగూరు

రైతుల కోసం జలసాధన పోరాటానికి ఊపిరిపోస్తూ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్న జలసాధన కమిటీ అధ్యక్షులు కేవీయస్.రెడ్డి మాజీ జడ్పీటీసీకి గౌరవంగా వ్యవసాయ కమిషన్ మెంబర్‌గా ఎన్నికైన సందర్భంగా శనివారం మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో కెవిఎన్.రెడ్డికి ఘనంగా సన్మానించారు. 40 ఏళ్ల పోరాటంలో ఈ గౌరవం దక్కడం చాలా సంతోషకరంగా ఉందని ఆయన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వగ్గు నారాయణ, మాజీ అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య, రామచంద్రయ్య, తిరుపతయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

న్యాయ సహాయం కోసం టోల్ ఫ్రీ 15100



నవతెలంగాణ-కందనూలు

అత్యవసర పరిస్థితులలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని ప్రజలు న్యాయ సహాయం పొందేందుకు 15100 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి రాజేష్ బాబు తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్జి పాల్గొని టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రారంభించారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. జిల్లా ప్రజలు ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఉచిత చేప పిల్లలను వినియోగించుకోవాలి

- మత్స్యకార సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అల్లోజీ



నవతెలంగాణ-బిజినేపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న చేప పిల్లలను చెరువుల్లో, కుంటల్లో విడిచి మత్స్య సంపద సృష్టించేలా సద్వినియోగం చేసుకోవాలని మత్స్యకార సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల అల్లోజీ కోరారు. మండల కేంద్రంలో ఫిషరీష్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో శనివారం చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేపట్టి మాట్లాడారు. వానలు విస్తారంగా కురవడంతో చెరువులు, కుంటలు నీటితో నిండుకున్నాయని నాణ్యమైన చేప పిల్లలను వదిలితే లక్షల విలువ చేసే చేపల ఉత్పత్తి చేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. గుడ్లనర్వ, ఖానాపూర్, లటుపల్లి, గంగారం, శాయిన్‌పల్లి, వెల్గొండ తదితర గ్రామాల మత్స్యకార సొసైటీ సభ్యులు చేప పిల్లలను తీసుకెళ్ళారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకార సహకార సంఘం డైరెక్టర్ మస్యూరి బంగారయ్య, మత్స్య శాఖ అధికారులు గంగారం, నరసింహులు, శ్రీకాంత్, సొసైటీల సభ్యులు చేతన్, బోనమోని వెంకటయ్య, జగ్గని కోటయ్య, రామకృష్ణ, సాయిబాబా ఉన్నారు.

ఎస్సై గురుస్వామికి సన్మానం



నవతెలంగాణ-తాడూర్

దళిత హక్కుల పోరాట సమితి డీహెచ్‌పీఎస్ తాడూరు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండల నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన గురుస్వామికి శాలువకప్పి సన్మానించి పుష్పగుచ్ఛని ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొమ్ము భారత్ మాట్లాడుతూ ఈ మండలంలో అంటరానితనం, కులవివక్ష అమానుషంగా పలు గ్రామాల్లో కొనసాగుతుందన్నారు. ఇటీవల దసరా సందర్భంగా దళితులు ఉత్సవాల్లో పాల్గొనకుండా దాడులు జరిగాయని, ఈ వివక్షత నిర్మూలన కోసం చర్యలు చేపట్టాలన్నారు. జస్టిస్ పున్నయ్య సిఫార్సుల ప్రకారం ప్రతి మంగళవారం అస్పృశ్యత నిర్మూలన దినోత్సవం మండలంలోని ఏదో ఒక గ్రామంలో చేపట్టాలని ఎస్సైని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోట్ర బాలు, ప్రధాన కార్యదర్శి కొమ్ము రాముడు, ఉపాధ్యక్షులు కొమ్ము రాగూర్, కార్యవర్గ సభ్యులు కొమ్ము శివుడు, లక్ష్మణ్, కురుమయ్య పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి.సయ్యద్



నవతెలంగాణ-అచ్చంపేట

పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) అచ్చంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసిల్దార్ కార్యాలయంలో విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎండి.సయ్యద్ పాల్గొని మాట్లాడారు. పేద విద్యార్థులకు రూ.8వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సాయి యాదవ్, మండల అధ్యక్షులు అంజి, కమిటీ సభ్యులు విజయ్, రాజు, ప్రవీణ్, మహేందర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఇష్టానుసారంగా ప్రజాధనం ఖర్చులు..?

- ఆడిట్ శాఖ అభ్యంతరాలను పట్టించుకోని అధికారులు
- అచ్చంపేట మున్సిపాలిటీలో రూ.7 కోట్లు ఖర్చులపై అభ్యంతరాలు



నవతెలంగాణ-అచ్చంపేట

ప్రభుత్వం వివిధ శాఖలకు ప్రజా సంక్షేమ కోసం పథకాల అమలు కోసం, అభివద్ధి పనుల కోసం ప్రతి ఏడాది నిధులు మంజూరు చేస్తుంటారు. ప్రభుత్వ శాఖలకు మంజూరు చేసిన నిధుల ఖర్చుల వివరాలపై ప్రతి శాఖలో ఆడిట్ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలో వివిధ ప్రభుత్వ శాఖలు వచ్చిన నిధులు ఏఏ పనులకు ఎన్ని నిధులు ఖర్చు చేశారు..! అనే వివరాలను ఆడిట్ శాఖ అధికారులు సమీక్షిస్తారు. ఆడిట్ శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసిన నిధులపై సంబంధించిన శాఖలో ఉన్నత అధికారులు బాధ్యులైన అధికారులపై నిధులు రికవరీ చేయాలి. శాఖపరమైన చర్యలు తీసుకోవలసి ఉంటుంది. కానీ నాగర్‌కర్నూలు జిల్లాలో ఆడిట్ శాఖల అభ్యంతరాలకు ఉన్నత అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో వివిధ శాఖల అధికారులు ప్రజాధనాన్ని ఇష్టానుసారంగా ఇచ్చినవిడిగా ఖర్చు చేస్తున్నారు. ప్రజా ప్రయోజనాల పనులకు ప్రాధాన్యతను ఇవ్వడం లేదు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట, నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలకు ప్రభుత్వం మంజూరు చేసిన నిధుల ఖర్చులపై ఆడిట్ శాఖ అధికారులు విచారించారు. కోట్ల రూపాయలు అధికారులు విచ్చలవిడిగా ఇస్తానుసారంగా ఖర్చు చేసినట్లు ఆడిట్ శాఖ అధికారులు నివేదిక రూపొందించారు. అచ్చంపేట మున్సిపాలిటీలో 41 పనులకు సంబంధించిన నిధులలో రూ.7కోట్ల 45లక్షల 53వేల 450లు 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆడిట్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. కల్వకుర్తి మున్సిపాలిటీలో 31 పనులకు సంబంధించి కోటి పది లక్షలు, కొల్లాపూర్ మున్సిపాలిటీలో 34 పనులకు సంబంధించి కోటి 79లక్షల 11వేల 576, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో 52 పనులకు సంబంధించి రూ.2 కోట్ల 79 లక్షలు నిధులు సక్రమంగా ఖర్చు చేయలేదని అభ్యంతరాలు వ్యక్తం చేసింది. పైన తెలిపిన ఆర్థిక సంవత్సరంలో పనిచేసిన అధికారులపై ప్రజాధనాన్ని రికవరీ చేయవలసి ఉండగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. వ్యవసాయ మార్కెట్లలో ఇదే పరిస్థితి నెలకొంది. ప్రజాధనాన్ని మార్కెట్ శాఖ అధికారులు విచ్చలవిడిగా ఖర్చు చేశారు. నాగర్‌కర్నూల్ మార్కెట్ యార్డ్‌కు సంబంధించి 2022-23 ఆర్థిక సంవత్సరం 9 పనులకు సంబంధించి రూ.10లక్షల 83వేల 741 అభ్యంతరాలను ఆడిట్ శాఖ అధికారులు గుర్తించారు. కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో 19 పనులకు సంబంధించి రూ.10లక్షల 65వేల 246, అచ్చంపేట మార్కెట్ యార్డులో 21 పనులకురూ రూ.5 లక్షల 52వేల 469, కొల్లాపూర్ అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్‌లో 29 పనులకు సంబంధించి రూ.63 లక్షల 76వేల 733 ఖర్చులకు సంబంధించిన ఆధారాలు సక్రమంగా ఆధారాలు రికార్డులలో నమోదు చేయలేదని ఆడిట్ శాఖ అధికారులు అభ్యంతరాలను గుర్తించారు. ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వ శాఖలకు ప్రభుత్వ విడుదల చేస్తున్న నిధులను అధికారులు ఇష్టానుసారంగా విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారు. ఆడిట్ శాఖ అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని ప్రజాధనం ఇష్టానుసారంగా ఖర్చు కాకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉంది.

ఆడిట్ అభ్యంతరాలను సరిచేసుకోవాలి..

ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వం ఇచ్చిన నిధులను ఖర్చు చేసిన వివరాలపై ఆడిట్ చేయడం జరుగుతుంది. వచ్చిన నిధులు ఖర్చుల వివరాలకు సంబంధించిన బిల్లులు, దస్త్రాలు ఆడిట్ శాఖ అధికారులకు ఇచ్చి అభ్యంతరాలను తొలగించుకోవాలి.

- ఏబీ.సంతోష్ రావు,
జిల్లా ఆడిట్ శాఖ అధికారి, నాగర్‌కర్నూల్.

ఉచిత టైలరింగ్ శిక్షణ ప్రారంభం

నవతెలంగాణ-కందనూలు

శ్రీసత్యసాయి సేవా సంస్థల ద్వారా సమాజంలో మహిళలకు ఉపాధి కల్పన,జీవనోద్ధారణ లక్ష్యంగా సేవలు అందిస్తున్నామని ఆల్ ఇండియా సత్యసాయి సేవల ఆర్గనైజేషన్ కమిటీ జాతీయ సభ్యులు డి.విష్ణువర్ధన్ రావు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మందిరంలో మహిళలకు శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవ ట్రస్ట్, సత్యసాయి సేవా సంస్థ ద్వారా ఉచితంగా ఇస్తున్న మహిళ టైలరింగ్, మగ్గం వర్క్, జ్యూట్ బ్యాగుల తయారీ ఉచిత శిక్షణను ఆయన ప్రారంభించారు. ఈ శిక్షణ ద్వారా మహిళలకు ఉపాధి కల్పనతో పాటు, సామాజిక సేవ, సత్ప్రవర్తన, మానవత్వ విలువలు మహిళలకు అలవర్తయన్నారు. శ్రీ సాయి ప్రశాంతి చారిటబుల్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు హకీమ్ మురళి మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారు స్వయంగా షిర్డీ సాయినాథుని విగ్రహాన్ని 1979లో ఇక్కడ ప్రతిష్ట చేశారని, 2006లో సేవలు శాశ్వతంగా అందించుటకు ట్రస్ట్ సంస్థను బాబా వారు పేదవారికి పలు వస్తువులు పంపిణీ చేస్తూ ప్రారంభించారన్నారు.

బాబా వారి బాటలోనే ఉపాధి, పలు సేవలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. 2006 నుండి నేటి వరకు 1929 మందికి వివిధ ఉపాధి శిక్షణలో అందించినట్లు తెలిపారు. మహిళలకు టైలరింగ్, డీటీపీ కంప్యూటర్ వర్క్, సెల్ ఫోన్ రిపేరింగ్, ఎంబ్రాయిడరీ వర్క్, మహిళలకు బ్యూటిషన్ కోర్సు, కార్ డ్రైవింగ్, హౌస్ ఎలక్ట్రికల్ వర్క్స్, మోటర్ వైండింగ్, మగ్గం, జ్యూట్ బ్యాగుల తయారీలలో ప్రత్యేక శిక్షణలు విడివిడిగా ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం మహిళ టైలరింగ్, జ్యూట్ బ్యాగ్‌ల తయారీలో 60 మంది, మగ్గం వర్క్ శిక్షణలో 30 మంది మహిళలు ప్రత్యేక శిక్షణ ఉచితం గా పొందుతున్నట్లు తెలిపారు. శిక్షణ సమయంలో వారికి భోజన,నివాస వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. నివాసం ఉన్న విద్యార్థులకు శిక్షణ సమయంలో వారి కి కావలసిన మెటీరియల్ కూడా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నైపుణ్యా శిక్షణ బాధ్యులు మాధవిలత, జిల్లా కన్వీనర్ గుబ్బ శంకర్, సాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీమ్ విశ్వ ప్రసాద్, శిక్షకురాలు సుమలత, వివిధ స్థాయి సంస్థల కన్వీనర్లు సువర్ణ, అనిత, కౌన్సిలర్ కొండూరు లలిత, మనోహర్, బాలకృష్ణ, తిరుపతయ్య, మహిళలు, యువత పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ నూతన సభ్యత్వ నమోదు



నవతెలంగాణ-కందనూలు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు శనివారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నూతన సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి రమేష్ కొప్పుల, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింలు చేతుల మీదుగా సభ్యత్వం రెన్యువల్, కొత్త సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులైన కార్యకర్తలారా! తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ప్రతి ఒక్కరూ రూ.100తో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోండి. రూ.5లక్షల వరకు ప్రమాద బీమా, కుటుంబ సభ్యులకు విద్యా, ఉద్యోగ, వైద్య సహాయం అందుతుంది. దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ఘన చరిత్ర మన తెలుగుదేశం పార్టీది. కావున సభ్యత్వం తీసుకోండి.. టీడీపీ కార్యకర్తను అని ఘనంగా చాటండి. తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని ఇప్పుడు మీ మొబైల్ ఫోన్ లేదా కంప్యూటర్ నుంచి వాట్సాప్ ద్వారా లేదా వెబ్ సైట్ లింక్ ద్వారా ఆన్‌లైన్‌లోనే పార్టీ సభ్యత్వం తీసుకోవచ్చు. పాత సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవచ్చు. జిల్లా తాలూక మండల గ్రామాలలో త్వరలోనే తెలుగుదేశం పార్టీ తరఫున సభ్యత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరివంతుగా వారు ఈ సభ్యత్వం నమోదు చేపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ, శివ, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'బడి పిల్లలను కూలీ పనులకు పంపితే కఠిన చర్యలు'



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

మండల పరిధిలోని పెద్ద ముద్దునూరులో పాఠశాలలకు వెళ్లే విద్యార్థులను ప్రతిరోజు ఆటోలలో వ్యవసాయ కూలీ పనులకు ముఖ్యంగా పత్తి చేలల్లో పత్తి తీయడానికి తరలించే ఆటోలను నాగర్‌కర్నూల్ పోలీసులు, బాలల రక్ష భవన్ అధికారులు నిలిపి, బాల కార్మిక వ్యవస్థ చట్టాల గురించి వివరించారు. పాఠశాలలో చదువుకోవాల్సిన చిన్నారులను దినసరి కూలీలుగా మార్చడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని అవగాహన పరుస్తూ హెచ్చరించారు. అదేవిధంగా ఆటోలో పరిమితికి మించి కూలీలను తరలించడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఎవరైనా ఎక్కువ మంది కూలీలను ఆటోలో తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. సరైన పత్రాలు లేని ఆటో యజమానులకు చలానాలు విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ చిన్న, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి వేణుగోపాల్, చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు సురేష్, కవిత పాల్గొన్నారు.

దేశి ఇటిక్యాలలో విద్యుత్ షాక్‌తో మహిళ మృతి



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని దేశిఇటిక్యాల గ్రామంలో కూర స్వామి భార్య భాగ్యమ్మ(28) శనివారం ఉదయం వాకిలి ఊడుస్తుండగా, వాకిట్లో తెగిపడిన కరెంటు తీగను తాకడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. చాలా రోజులుగా విద్యుత్ వైరును సరి చేయాలని అధికారులతో చెప్పి మొరపెట్టుకున్న సరి చేయలేదన్నారు. నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న విద్యుత్ శాఖ అధికారులు వచ్చే వరకు మృతదేహాన్ని ఇక్కడి నుంచి కదిలించేది లేదని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ముందు ప్రధాన రహదారిపై దేశీ ఇటిక్యాల గ్రామస్తులు, ప్రజా సంఘాల వారు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారుల కారణంగానే భాగ్యమ్మ మృతి చెందిందని, ఆ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తూ, ఐదు ఎకరాల పొలాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.

భాగ్యమ్మ కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న



ప్రజా సంఘాల ధర్నాలో పాల్గొన్న కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ నిరుపేద దళిత మహిళ భాగ్యమ్మ కుటుంబానికి రూ.10 లక్షలు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, భర్తకు ప్రభుత్వ ఉద్యోగం, పిల్లలకు కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అందించుటకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో దళిత మహిళ భాగ్యమ్మ మృతి చెందిందని, దీనికి విద్యుత్ జిల్లా అధికారులు బాధ్యత వహించి, సంబంధిత లైన్‌మాన్‌పై చట్టపరంగా చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని పక్షంలో జిల్లాలోని అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అనం తరం పోలీసులు కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి రాస్తారోకును విరమింపజేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని ఎస్సై గోవర్ధన్ తెలిపారు.



మాదకద్రవ్యాల, సీజన్ వ్యాధులపై కళాజాత ప్రదర్శన

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలో యువత మాదక ద్రవ్యాల అలవాటు వల్ల కలిగే నష్టాలను, సీజన్ వాదుల పట్ల జరిగే ప్రమాదాలను, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, డీఎంహెచ్ఓ స్వరాజ్ లక్ష్మి ఆదేశాల మేరకు కళా జాతక బృందం శనివారం తమ ఆట, పాటలతో టీం లీడర్ భాస్కర్ ఆధ్వర్యంలో ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో కళాకారులు శివ నాగులు, డప్పు నరేందర్, సింగర్ సికిందర్, శివయ్య, కళాకారిణులు పార్వతమ్మ, రేణుక, పర్వతాలు, తుపాకుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని అర్హతలున్న నాయకుడు మల్లు రవి

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

ఇచ్చిన పదవికి అన్ని విధాలుగా అర్హతలు కలిగిన జననేత.. ప్రజా నాయకుడు నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవికి కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడం అభినందనీయమని కాంగ్రెస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఎలుగొండ మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పార్లమెంటుకు సంబంధించిన ఏడు అసెంబ్లీలకు ఇదివరకే శిక్షణ తరగతులు నిర్వహించిన ఘనత డాక్టర్ మల్లు రవికి దక్కుతుందని గుర్తు చేశారు. నేటి నుండి మొదలుకొని ప్రతి అసెంబ్లీకి రెండు రోజుల చొప్పున శిక్షణ తరగతులు ఇండస్ట్రీకి సంబంధించిన అవగాహన సదస్సు నిర్వహించడానికి శాసనసభ్యులతో కలిసి సమ్మేళనం చేసుకుంటూ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యత్వ పదవిని అన్ని విధాల అర్హులైన డాక్టర్ మల్లు రవికివ్వడం హర్షనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాధి కల్పనను యువతీ, యువకులు, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

పశువుల కాపరిపై ఎలుగుబంటి దాడి

నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల అటవీ ప్రాంతంలో పశువులను మేపుతున్న వ్యక్తిపై ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన అమ్రాబాద్ మండలంలో చోటు చేసుకుంది. నల్గొండ జిల్లా చందంపేట మండలం కుషాయిపల్లి గ్రామానికి చెందిన అంజయ్య పదర మండలం ఉడిమిళ్ళ గ్రామ సమీప అడవి ప్రాంతంలో గత కొంతకాలంగా పశువులను మేపుతున్నాడు. శనివారం పశువులను చూసి తిరిగి అడవిలో నడుచుకుంటూ వస్తుండగా ఎలుగుబంటి ఒక్కసారిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. తీవ్ర గాయాలతో శరీరం అంతా రక్తంతో ఉమిళ్ళ గ్రామానికి చేరుకున్నాడు. గ్రామస్తులు అతని చూసి భయంగాల కు గురయ్యారు. అడవిలో ఎలుగు బంటి దాడి చేసిందని గ్రామస్తులకు తెలిపాడు. స్థానికులు 108కు సమా చారమిచ్చి ఆస్పత్రికి తరలించారు.

విద్యుత్ షాక్‌తో ఉద్యోగి మృతి

బల్మూరు : విద్యుత్తు శాఖలో పనిచేస్తున్న శంకర్(33) అనే ఉద్యోగి శనివారం విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొండనాగుల గ్రామానికి చెందిన శంకర్ గోదల్, కొండారెడ్డిపల్లి ఏఎల్ఎంగా పనిచేస్తున్నారు. చెన్నారం గ్రామానికి చెందిన ఒక రైతు పొలంలో విద్యుత్ సమస్యను సరి చేస్తుండగా ఈ సంఘటన జరిగింది. చెన్నారం ఫీడర్ నుండి ఎల్‌టీ తీసుకుని గోదల్, కొండారెడ్డి పల్లి ఫీడర్ స్తంభం ఎక్కడంతోనే ఈ సంఘటన చోటు చేసుకున్నదని తెలిపారు. చెన్నారం ఫీడర్ బందు చేసి విద్యుత్తు ఉన్న స్తంభం వేరేది ఎక్కడంతోనే ఇట్లా జరిగిందని తెలిపారు.

మృతునికి భార్య మంజుల ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడిని అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి విచారించనున్నట్టు పోలీసులు తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ - గద్వాల
ఆదివారం అక్టోబర్ 27 2024 www.navatelangana.com

సమగ్రాభివృద్ధికి నిరంతర పోరాటాలు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా సమగ్రాభివృద్ధికి నిరంతర పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక అనంత కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న సిపిఎం జిల్లా 3 వ మహాసభల సందర్భంగా 2 వ రోజు నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ ప్రకటించారు. జిల్లా కార్యదర్శి గా ఏ.వెంకటస్వామి,జిల్లా కమిటీ సభ్యులుగా వివి నరసింహ ఉప్పేర్ నరసింహ జి.రాజు రేపల్లె దేవదాసు వరం జ్యోతి మద్ది లేటి ఈదన్న నర్మద రమేష్ లతో 11 మందితో,నూతన జిల్లా కమిటీని ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల నుండి జిల్లాను తమ ఆర్థిక అంగ బలాలతో పీడిత ప్రజలపై ఆధిపత్యాన్ని చెలాయిస్తున్న అగ్ర కుల భూస్వాములకు వ్యతిరేకంగా, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలను చైతన్యవంతం చేసి వారిని ఉద్యమాలలోకి తీసుకురావలసిన బాధ్యత నూతన జిల్లా కమిటీ పై ఉందన్నారు. విభజన, విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్య పోరాటాలలోకి తీసుకురావాలన్నారు. అనంతరం రాబోయే 3 సంవత్సరాలకు గాను జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం 18 తీర్మానాలను మహ సభ ఏకగ్రీవంగా ఆమోదించుకుంది. జూరాలలో పూడికతీత పనులు ప్రారంభించి నీటి నిల్వ సామర్థ్యాన్ని 17 టీఎంసీలకు పెంచాలని,ర్యాలంపాడు రిజర్వాయర్ కు మరమ్మతులు చేయాలన్నారు.,గట్టు ఎత్తి పోతల పనులను వెంటనే పూర్తి చేసి 33 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని తుమ్మిల్ల మల్లమ్మ కుంట రిజర్వాయర్ పనులు వెంటనే ప్రారంభించాలని సీడ్ పత్తి రైతులను మోసం చేస్తున్న సీడ్ ఆర్గనైజర్ ల పై చర్యలు తీసుకోవాలన్నారు. త్రై పార్టీ ద్వారా కంపెనీలు రైతులతో నేరుగా ఒప్పందం చేసుకోవాలని,పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టాలని, కంకర ఇసుక మొర్రం అక్రమ రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిని 300 పడకలకు పెంచాలని అలంపూర్ చౌరస్తా లోని ప్రభుత్వ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని తెలిపారు. జిల్లాలో పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని, బీచుపల్లి దగ్గర మూతపడిన విజయ వర్ధిని ఆయిల్ మిల్లును పున ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్మికుల కోసం ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, తదితర 18 తీర్మానాలను మహా సభ ఏకగ్రీవంగా ఆమోదించుకొన్నది రానున్న 3 సంవత్సరాల కాలంలో తీర్మానాల అమలు కు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం పోరాటాలు చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మహా సభలలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ వివిధ మండలాల నుంచి సీపీఐ(ఎం) కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలి

- జల శక్తి అభియాన్ కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ సెక్రటరీ అమిత్ శుక్ల



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

నీటి వనరుల పునరుద్ధరణ, పరిరక్షణకై అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని జల శక్తి అభియాన్ కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ సెక్రటరీ అమిత్ శుక్ల అన్నారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జలశక్తి అభియాన్ క్యాచ్ ది రెయిన్-2024 నారిశక్తి సే జలశక్తి అనే ఇతివృత్తంపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనశక్తి అభియాన్ కేంద్ర గ్రామీణాభివృద్ధి సంస్థ జాయింట్ సెక్రెటరీ అమిత్ శుక్ల మాట్లాడుతూ, నీటి సంరక్షణ మరియు నిర్వహణలో మహిళలు కీలక భూమిక నిర్వహించాలని, నీటి సంరక్షణ, ప్రాముఖ్యత, భూగర్భ జలాలు, నాణ్యమైన నీటి సరఫరా, స్వచ్ఛమైన నీటి వనరుల ప్రాముఖ్యతను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సంబంధిత శాఖలన్ని సమన్వయంతో పని చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో చేపట్టిన వాటర్ బాడీస్ పనులు అన్నింటిని జియో టాకింగ్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్, డీఆర్‌డిఓ శాఖలు జిల్లాలో చేపట్టిన పనులపై పీపీటీ ప్రజెంటేషన్ నిర్వహించారు.అంతకుముందు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తో కలిసి ఆయన మొక్కలు నాటారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను ఆయన పరిశీలించారు. సమావేశంలో జల శక్తి అభియాన్ టెక్నికల్ ఆఫీసర్ మధుసూదన్, డీఆర్‌డిఓ నర్సింగ్ రావు, జిల్లా ఫారెస్ట్ అధికారి నవీన్ రెడ్డి, భూగర్భ జల శాఖ డిప్యూటీ డైరెక్టర్ మోహన్, జడ్పీ సీఈఓ కాంతమ్మ డీపీఓ శ్యాంసుందర్, ఇరిగేషన్ శాఖ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

- నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అక్రమ మైనింగ్ బ్లాస్టింగ్ వల్ల గాయాల పాలైన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అక్రమ బ్లాస్టింగ్ లో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను శనివారం గొంగళ్ళ రంజిత్ కుమార్ తన బృందంతో పరామర్శించారు.గట్టు మండలం సల్కాపురం గ్రామం సమీపంలో భారత్ మాల ప్రాజెక్టు చేపడుతున్న ఓ ప్రైవేటు కంపెనీ కాంట్రాక్టర్ ఆధ్వర్యంలో అక్రమంగా గుట్టల్లో బ్లాస్టింగ్ జరుగుతుండడం వల్ల పక్కనే ఉన్న పంట పొలంలో పనిచేసుకుంటున్న కార్తీక్ కు తీవ్ర గాయాలు కాగా పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా గొంగళ్ళ రంజిత్ కుమార్ మాట్లాడుతూభారత్ మాల ప్రాజెక్టు చేపడుతున్నటువంటి కాంట్రాక్టర్ సరైన అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా గుట్టలను పేల్చేస్తున్నారని అక్రమంగా బ్లాస్టింగ్ నిర్వహించడం వల్ల రెండు రోజుల క్రితం సల్కాపురం గ్రామానికి చెందిన సరోజమ్మ,పద్మ,కార్తీక్ లకు తీవ్రంగా గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని,అక్రమ బ్లాస్టింగ్ వల్ల చుట్టుపక్కల గ్రామాలలో ఇండ్లు కంపించిపోతున్నాయని, గతంలో కూడా వీరి అక్రమ నిర్వాహకం వల్ల ఒకరు చనిపోయారని వెంటనే వీరిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.త్వరలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బ్లాస్టింగ్ జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శిస్తామని,అలాగే ఈ కాంట్రాక్టర్లు అక్రమంగా మట్టి తవ్వకాలు కూడా చేపడుతున్నారని వీటన్నిటిపైన వాస్తవాలు సేకరించి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదిస్తామని అన్నారు.పరామర్శించిన వారిలో కన్వీనర్ బుచ్చిబాబు, శ్రీనివాస్ యాదవ్, రంగస్వామి,నాగరాజు ఉన్నారు.

పాఠశాలలను ఎంఈఓ తనిఖీ



నవతెలంగాణ- గట్టు

మండల కేంద్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాల కేజీబీవీ పాఠశాలలను తోపాటు మండల పరిధిలోని తుమ్మలచెరువు పాఠశాలను అకస్మాత్తుగా ఎంఈఓ నల్లారెడ్డి శనివారం తనిఖీ చేశారు. ఆయన పాఠశాలల్లోని రికార్డులను హాజరు శాతాన్ని పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లా డుతూ ప్రతిరోజు సమయం పాలన పాటించాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. అదేవిధంగా హాస్టల్లో ఉన్న పిల్లలకు సరైన భోజన వసతి కల్పిం చాలని ఆయన తెలిపారు.అదేవిధంగా తుమ్మలచెరువు గ్రామంలోని ఎస్ఏ వన్ పరీక్షను తనిఖీ చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండల స్పెషల్ అధికారిగా డైరెక్టర్ గోవిందయ్య



నవతెలంగాణ- గట్టు

మండలంలోని జూలై 2 రెండవ తేదీన ఎంపీపీ పదవి కాలం పూర్తవడంతో అప్పటి నుంచి స్పెషల్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. మొదటగా లేబర్ ఆఫీసర్ వెంకటరమణ రెండోసారిగా లేబర్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక ఇప్పుడు శనివారం మండల స్పెషల్ అధికారిగా అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్లూమ్స్ గోవిందయ్యను బాధ్యతలు స్వీకరించారు.

నవంబర్ ఒకటో తేదీన సీఎం కప్

నవతెలంగాణ గట్టు

మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల కేజీబీవీ పాఠశాలలో సీఎం కప్ 2004 సంబంధించిన పోటీలను నిర్వహి స్తున్నట్లు ఎంపీడీవో చెన్నయ్య తెలియచేశారు సంబంధించిన గ్రౌండ్ను గురుకుల సంక్షేమ పాఠశాల కేజీబీవీ పాఠశాలలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కబడ్డీ వాలీబాల్ ఖో ఖో దానికి సంబంధించిన క్రీడలకు మండలం లోని ఉన్న ఎవరైనా ఆసక్తి గలవారు ఉంటే 18 సంవత్సరాలలోపు వారి పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. జూనియర్ అసిస్టెంట్ రవీందర్ ను పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఫోన్ నెంబర్ 8897167163 నెంబర్ కు ఫోన్ చేసి వాళ్ళ పేరు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.



సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



నవతెలంగాణ ఇటిక్యాల

ఇటిక్యాల మండలం పుట్టాన్ దొడ్డి గ్రామము నుంచి ఎర్రవల్లికి వెళ్లే దారిలో ఉన్న శేషరెడ్డి వాగు కల్వర్టు గత నెల రోజుల క్రితం భారీ వర్షాలు పడటం తో నీటి ప్రవాహానికి ధ్వంసమైంది. కల్వర్టు మరమ్మతులకి రిపేర్ టు సిడి వర్క్స్ ఆర్ఆర్/ఎఫ్ నిధులనుంచి సీసీ రోడ్డుకు ఐదు లక్షల రూపాయల నిధులు మంజూరు విడుదల చేశారు.శనివారం అండెబోయిన్ వెంకటేష్ యాదవ్, ఎర్రవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో అల్లబకాష్ గొల్లకృష్ణ వడ్డే ఈదన్న,మహేష్, శ్రీరాములు, రవింద్రబాబు,మాబునర్సింహా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన సాంకేతిక పద్ధతులతోనే అధిక దిగుబడులు

- కలెక్టర్ బి ఎం సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి





నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతులు నూతన సాంకేతిక పద్ధతులతో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శనివారం గద్వాల వ్యవసాయ మార్కెట్ కమిటీ (గంజి)లో ఏర్పాటు చేసిన గద్వాల రైతు సదస్సు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొని ఈ సందర్భంగా ముందుగా వారు పూజ కార్యక్రమం నిర్వహించి, ఆ తరువాత కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు. ఉద్యానవనశాఖ, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ స్టాల్స్‌లో విత్తనాలు, వ్యవసాయ, ఉద్యానవన పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్ ఉత్పత్తులు, ఎరువులు, పురుగుమందులు, వినూత్న పరికరాలు వంటి వ్యవసాయ, ఉద్యానవనానికి సంబంధించిన పలు వస్తువులు ప్రదర్శించబడ్డాయి.ప్రతీ స్టాల్‌ను పరిశీలించి అందులో ప్రదర్శించిన సాంకేతికత, ఆధునిక పద్ధతులపై వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మన జిల్లాలో ప్రజలు సుమారు 80 శాతం మంది జీవనాధారం వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు ఆధునిక పద్ధతుల మీద అవగాహన కల్పించేందుకు, పల్లె సృజన, గద్వాల ఎమ్మెల్యే తో కలిసి ఈ రైతు సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సదస్సులో మొత్తం 40 స్టాల్స్ ఏర్పాటు చేయగా, ఇందులో విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, డ్రిప్ ఇరిగేషన్ ఉత్పత్తులు, ఆర్గానిక్ ఎరువులు, నానో టెక్నాలజీ ఆధారిత యూరియా,పెస్టిసైడ్స్ వంటి అంశాలను ప్రదర్శించారు. మన జిల్లాలో 4 లక్షల ఎకరాల్లో ప్రధానంగా వరి, పత్తి పంటలు సాగు అవుతున్నాయని అన్నారు. హార్టికల్చర్, అగ్రికల్చర్ ఇతర డిపార్ట్‌మెంట్ల ద్వారా రైతులకు అధిక లాభాలను కలిగించే పంటల గురించి అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఒక ఎకరా వరి పంట సాగు చేయడానికి సుమారు 12 లక్షల లీటర్ల నీరు అవసరం కాగా, కందిపప్పు, హార్టికల్చర్ వంటి ఇతర డ్రై పంటలకు కేవలం 5-6 లక్షల లీటర్ల నీరుతోనే పంటను సాగు చేయవచ్చని అన్నారు. ఇది నీటి వనరులను సంరక్షించడంలో మాత్రమే కాకుండా, రైతులకు ఖర్చు తగ్గించడంలో కూడా సహాయపడుతుందన్నారు. ఈ సదస్సు ద్వారా రైతులు తమను తాము మెరుగు పర్చుకోవచ్చని, పంటల పెరుగుదల, ఖర్చు తగ్గింపు, అధిక లాభాలు సాధించేందుకు ఈ అవగాహన కార్యక్రమం ఉపయోగ పడుతుందని అన్నారు. అందరూ దీన్ని సద్వినియోగం చేసుకుని మరింత మందికి ప్రోత్సాహకంగా ఉండాలని కలెక్టర్ అన్నారు. గద్వాల్ శాసన సభ్యులు కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రైతు అవగాహన సదస్సును ప్రతి ఏడాది అక్టోబర్-నవంబర్ నెలల్లో నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, ఆర్.డి.ఓ రామ్ చందర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్ భాష, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అందరికీ మేలు చేయండి..! అందరిని ప్రేమించండి



నవతెలంగాణ- ఇటిక్యాల

ఎర్రవల్లి మండలంలో శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల నందు శనివారం నిర్వహించిన (కమ్యూనిటీ హెల్పర్స్) అంటే సమాజానికి సేవ చేసేవారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మధులిక గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆకలి గొప్పదా ఆలోచన గొప్పదా "అంటే" ఆకలి అవసరాన్ని చూపిస్తుంది.. ఆలోచన బ్రతకడం నేర్పిస్తుంది అని...గెలుపు వెనక పరిగెత్తడం మాని ప్రయత్నం వెనక పరిగెత్తు అప్పుడు గెలుపు నీ వెనక పరిగెడుతూ వస్తుంది అంటూ విద్యార్థులకు వినసొంపైన మాటలు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పారు. చిన్నారులు చూడ చక్కని డ్రస్సులతో డాక్టర్స్ , లాయర్స్ , పోలీస్ , టీచర్స్, డ్రైవర్స్ రైతుల వేషధారణతో నిర్వహించే ఈ సమాజ సేవ చేసే అవకాశం కల్పించడం ఇప్పటినుండే విద్యార్థులకు గురువులు మరియు తల్లిదండ్రులు తెలియపరచాలన్నారు.చిన్నప్పటినుండే జీవితంలో ఎదిగే అవకాశాన్ని సృష్టించుకోగలగాలామన్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీ వీర గోవర్ధన్ రెడ్డి , డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి , కరస్పాండెంట్ శ్రీమతి మధులిక రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్న లక్ష్మి మరియు అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

28న జాబ్ మేళా



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

హెటిరో కంపెనీ ఆధ్వర్యంలోప్రభుత్వ జూనియర్ కళాశాలక(కోబి ఎడ్యుకేషన్) గద్వాలలో 28న ఉదయం 9 గంటలకు జాబ్ మేళా నిర్వహించ నున్నట్లు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాధి కారి హృదయ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యో గానికి పదిలో60శాతం మార్కులు ఇంటర్మీడియట్లో MPC BPCలో 55శాతం మార్కుల తో విద్యా సంవత్సరం 2022-23 2023-24 లలో ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు ప్రయాణ ఖర్చులు రూమ్ సౌకర్యం ఇతర అలవెన్సెస్ కూడా కంపెనీ ఇస్తుందన్నారు. మొదటి సంవత్సరం రూ.12,500 జీతం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మే ళకు అభ్యర్థులు ఆధార్ కార్డు ఒరిజినల్ ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లు ఒరిజినల్ రెండు సెట్లజిరాక్స్ కాపీలు తీసుకొని హాజరుకావాలని ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

బాలికలు చదువులో రాణించాలి

జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

బాలికలు చదువులో రాణించాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారిణి సుధారాణి అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మహిళా, శిశు సంక్షేమశాఖ,జిల్లా మహిళా సాధికారత, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బేటి బచావో.. బేటి పడావో కార్యక్రమాని శనివారం గద్వాలలోని బాల సదనం లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్ల లను రక్షించు కుందామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డీడబ్ల్యూఓ మాట్లాడుతూ ఆడపిల్లలపై ఉండే వివక్షత, హింస, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలపై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సమ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని అన్నారు. బాలికలు స్వయం సమృద్ధి సాధించాలని, గతంలో వంటింటికే పరిమితమైన మహిళలు నేడు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తుండడం హర్షణీయమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లల కోసం అనేక చట్టాలను తీసుకువచ్చాయన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ఆడ పిల్లలకు చిన్న వయస్సులోనే వివాహాలు చేసి ఇబ్బందులకు గురిచేయద్దని, బాల్యవివాహాలు, ఆడపిల్లల విక్రయం చట్టరీత్యా నేరమనిమన్నారు. మహిళా, శిశు సంక్షేమశాఖ,జిల్లా మహిళా సాధికారత, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఈకార్యక్రమంలో నిర్వహించారు. సీడబ్ల్యూసీ చైర్మన్ సహదేవుడు, సర్ అండ్ సీడబ్ల్యూసీ మెంబర్ జయభారతి, డీసీపీ నరసింహ కౌన్సిలర్ సురేష్, జెండర్ స్పెషలిస్ట్ సరోజ, చిట్టెమ్మ, ఆర్థిక అక్షరాస్యత నాగరాజు, అకౌంటెంట్ వేణుగోపాల్, కమ్యూనిటి ఎడ్యూకేటర్ కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎస్బిఐ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ- గట్టు

మండలం అరగిద్దా గ్రామంలో ఎస్బిఐ ఫౌండేషన్ భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహి ంచారు.ఈ క్యాంపులో కర్నూలు నుండి వచ్చినా పిల్లల వైద్యుడు, ఆర్థోపెడిక, జనరల్‌డాక్టర్లు(బి.పి/ షుగర్) ఉచితంగా వైద్య పరీక్షలు,మందుల పంపిణీ చేశారు. రక్త పరీక్షలు చేశారు ఈ కార్యక్ర మంలో దాదాపు 400 పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలోని భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ డాక్టర్ నరసింహులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,లాబ్ టెక్నీషియన్ సునీల్, ఫార్మాసిస్ట్ అరుణ, ఆపరేటర్ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

అక్రిడేషన్ విధానాల కమిటీలో

దళిత జర్నలిస్ట్ సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి

దళిత జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపకుడు అధ్యక్షులు కాశపోగు జాన్



నవతెలంగాణ -ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లా జర్నలిస్టుల అక్రిడేషన్ల జీవో 1395 ను సవరించి దళిత జర్నలిస్ట్ సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలని దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కాశపోగు జాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. డేవిడ్ లు డిమాండ్ చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మీడియా అకాడమీ చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు, దళిత జర్నలిస్ట్ సంఘాలకు మంచి గుర్తింపునిచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం దళిత జర్నలిస్ట్ సంఘాలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి ఇద్దరిని, బీసీ, మైనార్టీ లను మాత్రమే అక్రిడేషన్ విధివిధానాల కమిటీలో ప్రాతినిధ్యం ఇచ్చారని వాపోయారు. ఈ విషయంపై రాష్ట్రంలోని దళిత జర్నలిస్ట్ సంఘాలు ఏకమై అక్రిడేషన్ విధివిధానాల కమిటీలో స్థానం సంపాదించేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.

ఇందిరమ్మ కమిటీలో రాజకీయ జోక్యం తగదు: బీఎస్పీ



మల్దకల్: ఇందిరమ్మ కమిటీలో రాజకీయ జోక్యం తగదని,పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలం మంజూరు చేయాలని బహుజన సమాజ్ గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి బండారీ రాజ్ అన్నారు. మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారి ఎస్ రాజ్ మాట్లాడుతూ పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇట్టి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సుమారు రెండు లక్షల 50 వేల జనాభా ఉన్న నియోజకవర్గానికి 3వేల ఇండ్లు ఎలా సరిపోతాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇంటి స్థలం లేక, పేదలు అనేక ఇబ్బం దులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు రాజకీయాలకు అతీతంగా వేయాలన్నారు. అలాకాకుండా కమిటీల ఎంపికకు సంబం ధించి ఆయా గ్రామాలు మున్సి పాలిటీల వారిగా సిట్టింగ్ ఎమ్మెల్యేలు సూచిం చిన తన అనుయాయుల పేర్లను సిఫారసులు చేస్తు న్నారని అది సరైనది కాదన్నారు. ప్రతి నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఒకేసారి ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్దకల్ మండల అధ్యక్షుడు ఉల్లిగడ్డలు గోవిందు, ప్రధాన కార్యదర్శి నరేష్ ఉన్నారు.



పాఠశాల తనిఖీ

నవతెలంగాణ-క్రిష్ణా

మండల పరిధిలోని మురహారదొడ్డి గ్రామ ప్రాథమిక పాఠశాలను కాంప్లెక్స్ ఉపాధ్యాయులు గణేష్ సింగ్ శనివారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయా తరగతుల విద్యార్థుల వద్దకు వెళ్లి పాఠ్యాంశాలను చదివించారు. ఎప్పటి పాఠ్యాంశాలను అప్పుడే చదివితే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా వంటగది, మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ సమావేశంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న, ఉపాధ్యాయులు ఎంఆర్.అజయ్, కుమారి, ఆకాంక్ష ఉన్నారు.

విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తు

- ఎస్.సూర్య మోహన్ రెడ్డి



నవతెలంగాణ-మరికల్

విద్యార్థులకు చదువు ద్వారానే ఉజ్వల భవిష్యత్తు దాగి ఉన్నదని సూర్య చంద్ర ఫౌండేషన్ అధినేత ఎస్.సూర్య మోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఉన్న మణికంఠ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల స్వాగతోత్సవం(వెల్ కామ్ పార్టీ)ను ఆత్మకూర్ రోడ్డులో గల సూర్య చంద్ర కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చక్కగా చదువుకుంటే మంచి భవిష్యత్తు దాగి ఉన్నదని , అలాగే ఉన్నత లక్ష్యంతో ఆ దిశగా ప్రయత్నం చేస్తే మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్ రావు, ప్రిన్సిపాల్ ముస్తక్, అన్సారి, అధ్యాపకులు శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, రాములు, ఈదన్న, రవి, రఘు, ప్రకాష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఆనంద్, ముబారక్, స్వప్న, అనిత, సంధ్యరాణి, మరికల్ యువక మండల అధ్యక్షుడు పి.రవికిరణ్, కాంగ్రెస్ నాయకులు రఘు, సత్యం, రామకృష్ణ రెడ్డి, కే.ఆంజనేయులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.9 లక్షల 90 వేలు



నవతెలంగాణ-అచ్చంపేట

శ్రీశైలం ఉత్తర ద్వారంగా ప్రసిద్ధి చెందిన మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో వెలసిన ఉమామహేశ్వరం దేవాలయం ఉండి లెక్కింపు శనివారం దేవాలయం ఆవరణలో నిర్వహించారు. గత ఏప్రిల్ 3 నుంచి 26 అక్టోబర్ వరకు మొత్తం 6 నెలల 23 రోజులకు గాను రూ.9లక్షల 90వేల 285 ఆదాయం వచ్చిందని దేవాదాయ పాలక మండలి చైర్మన్ భీరం మాధవ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ నాగర్‌కర్నూలు జిల్లా పరిశీలకులు వెంకటేశ్వరమ్మ, పాలక మండలి సభ్యులు, ఈఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎం సహాయనిధి చెక్ కొండంత అండ

- మాజీ జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ నాగపురి విష్ణు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

అనారోగ్యంతో బాధపడుతున్న, ఏందిరా అనుకోకుండా జరిగే ప్రమాదాలకు గురైన వారికి సీఎం సహాయనిధి చెక్కు కొండంత కొండంత అండగా సహకరిస్తుందని మాజీ గ్రంథాలయ చైర్మన్ అన్నారు. ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలిసినా మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు మంత్రి జూపల్లి కృష్ణారావుకు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి మెరుగైన వైద్యం కోసం రూ.55వేలు విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించారు. మంత్రి జూపల్లి ఆదేశాల మేరకు ఇట్టి చెక్కును మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగపురి విష్ణు కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ చెక్కును అందజేసి ఆదుకున్నందుకు మంత్రికి, మాజీ గంగారాయ చైర్మన్‌కు, కాంగ్రెస్ నాయకులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ దొండ శ్రీనివాసులు, మాజీ ఉపసర్పంచ్ బొందయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ సీనియర్, యువ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ.. అకాల మరణం చెందిన మృతుల కుటుంబాలకు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి ఆర్థిక చేయూతను అందిస్తున్నారని కాంగ్రెస్ నేత గంగాపురం శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాచాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కాల్య తండాకు చెందిన పాత్లవత్ హర్యా నాయక్ భార్య బదిలీ(50) అనారోగ్యంతో మృతి చెందారు. కాంగ్రెస్ నేత రాచాలపల్లి కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జకినాలపల్లి మాజీ సర్పంచ్, ప్రజా నాయకుడు, జననేత తలసాని అనిల్ రెడ్డి మృతురాలి కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపి నాయక్, నర్సింహ, రాజు, సోమ్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతులకు సరిపడ్డ గిట్టుబాటు ధర లభిస్తుంది : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఊట్కూర్

రైతులకు సరిపడా గిట్టుబాటు ధరలతో పత్తి కొనుగోలు చేయనున్నారని మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీహరి అన్నారు. శనివారం మండల పరిధిలోని తిప్రస్‌పల్లి గ్రామ శివారులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను తీసుకువచ్చిన పత్తిని పరదర్శకంగా కొనుగోలు చేయాలని సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు గిట్టుబాటు ధరలతో పత్తి కొనుగోలు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ఓబులాపూర్ వెంకటేష్‌గౌడ్, పగిడిమరి అలీమ్, వివిధ గ్రామాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

జెమిలి ఎన్నికలు అప్రజాస్వామికం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్



నవతెలంగాణ-మాగనూర్

మాగనూరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం దగ్గర సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జెమిలి ఎన్నికలపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.సాగర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న జెమిలి ఎన్నికల విధానం అప్రాజస్వామికమని, నియంతృత్వ ధోరణికి నిదర్శనమన్నారు. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ఎన్నికలు విడిగా జరగడం ఖర్చుతో కూడిన పని అని అభివృద్ధి కుంటుపడుతుందని వితండవాదన చేస్తున్నారు. కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలు మాఫీలు చేస్తున్న ప్రభుత్వం ఈ వాదన తేవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం కోసం ఇలాంటి అప్రజాస్వామిక విధానాలను రుద్దుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్‌రాంరెడ్డి, పి.ఆంజనేయులు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సిఆర్.గోవింద్ రాజ్, సీనియర్ నాయకులు భరత్ కుమార్, వి.వెంకటయ్య, ఎస్.ఆంజనేయులు, నర్సింహా, అశోక్, బాలు, నరసింహ, నయ్యుమ్, దేవప్ప ఏరియా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

షీ-టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-నారాయణపేట

ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని అగ్రికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు షీ-టీమ్ పోలీసులు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా షీ-టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ కళాశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి. కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే నారాయణపేట షీ-టీమ్ సెల్ నంబర్ 8712670398కి సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో షీ-టీమ్ పోలీసులు చెన్నయ్య, లెక్చరర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభమైన టీడీపీ సభ్యత్వం నమోదు



నవతెలంగాణ-నారాయణపేట

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన నారాయణపేట నియోజకవర్గం నాయకులు హైదరాబాద్ ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జూము ద్వారా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తెలుగుదేశం పార్టీ సభ్యత్వము నమోదు చేసుకోవడం జరుగుతుంది. సభ్యత్వం చేసుకున్నవారు రెన్యువల్ చేసుకోవడం, కొత్తగా సభ్యత్వం తీసుకునేవారు సభ్యత్వం తీసుకోవడం జరుగుతుంది. సభ్యత్వం రుసుము రెండు సంవత్సరాలకు రూ.100 ఈ సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5లక్షలు ప్రమాద బీమా కల్పించడం జరుగుతుంది. తెలుగుదేశం పార్టీ కార్యకర్త మరణిస్తే దహన సంస్కారాలకు రూ.పదివేలు తెలుగుదేశం పార్టీ ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది. నారాయణపేట జిల్లాలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేపట్టి జిల్లాలో పెద్ద ఎత్తున కార్యకర్తలను పార్టీలో చేరిపిస్తామని, రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో పూర్వ వైభవం తీసుకొస్తామని పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు కందనపల్లి మాజీ ఉపసర్పంచ్ రాములు యాదవ్, మొగులప్ప, భీమప్ప, పెంటప్ప, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్ కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ బృందం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్న సమస్యలను, పేషెంట్లకు సరేనా వైద్యం అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేరుకు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో ఈ ప్రాంత ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని ఎమర్జెన్సీ సమస్యలు తలెత్తినప్పుడు మహబూబ్‌నగర్‌కు రెఫర్ చేస్తున్నారన్నారు. డాక్టర్, సిబ్బంది, పోస్టులు ఖాళీగా ఉన్న భర్తీ చేయడం లేదు. అక్కడ ఉన్న మెడికల్‌లో మందుల కొరత ఉంది. అన్ని రకాల రోగాలకు సంబంధించి మందులు అందుబాటులో లేవు. అని పేషెంట్లకు బయటికి పోయి మందులు తెచ్చుకోవాలని చెప్తున్నారు.

గతం లో పనిచేసిన సూపర్ ఇండెంట్ ఇచ్చిన సమాచారం మేరకు మందులకు, ఆక్సిజన్‌కు లక్షల్లో బిల్లులు చూయించారు. కానీ ఆస్పత్రిలో రోగులకు మాత్రం మీ రోగానికి సరైన మందులు లేవని చెప్పడం సిగ్గు చేటన్నారు. ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులను సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని, పేదలకు సరైన వైద్యం అందించాలని జిల్లా ఆస్పత్రికి అంబులెన్స్ సౌకర్యం ఉండాలి, కానీ లేవు 108 అంబులెన్స్‌లు సరిపడా లేవు. జిల్లా మొత్తానికి కేవలం 6-7 మాత్రమే ఉన్నాయి. జిల్లా ప్రజలకు ఇవి సరిపోవడం లేదు. కొత్త అంబులెన్స్‌లను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఆస్పత్రిలో డెలివరీ పేషెంట్స్‌కు మరుగుదొడ్లు కూడా సరిగా లేవని, ఇతర జనరల్ వార్డ్‌కు వెళ్లి మరుగు దొడ్లను వాడుకోవాలి. ఇది చాలా క్రిటికల్ సమస్య. వెంటనే పరిష్కరించాలి. ఆస్పత్రిలో అన్ని సమస్యలను పరిష్కరించి పేషంట్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. డాక్టర్ జీవన్ కుమార్‌ను మాస్ లైన్ బృందం కలిసింది. రోజువారీగా పెరుగుతున్న పేషంట్ల కనుగుణంగా డాక్టర్స్‌ను సిబ్బందిని పెంచి మందులు సప్లై చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు స్వేరో నేషనల్ కన్వెన్షన్ బహిరంగ సభ



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా స్వేరోస్ అధ్యక్షులు బండ మీద కృష్ణ ఆధ్వర్యంలో 'స్వేరో నేషనల్ కన్వెన్షన్ బహిరంగ సభ గోడ పత్రికను' డీటీఓ బాలు నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆదివారం సిద్ది పేట జిల్లా బెజ్జంకిలో జరగబోయే స్వేరో నేషనల్ కన్వెన్షన్ బహిరంగ సభకు జిల్లాలోని స్వేరోస్ నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్వేరోస్ జోనల్ అధ్యక్షులు గిద్దె విజయ్ కుమార్ మాట్లాడుతూ.. అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అని మూడు నినాదాలపై గ్రామవంతమైన సమాజాన్ని నిర్మించడం కోసం స్వేరోస్ నెట్వర్క్ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. సిద్దిపేట జిల్లా బెజ్జంకిలో జరగబోయే స్వేరో నేషనల్ కన్వెన్షన్ సభ, "జీవితాలను మార్చే వ్యాపారం నిర్మించడం ఎలా.." అనే అంశంపై సభ జరగనుంది అని చెప్పారు. అందరూ పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి పాకుల శివశంకర్, జాయింట్ సెక్రెటరీ, సంపత్ కుమార్, బొల్ల జగన్, గడ్డంపల్లి మల్లేష్, రామ లక్ష్మణ్, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వం నమోదు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండలంలో నూతన డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులందరూ పీఆర్‌టీయూ టీఎస్‌లో చేరాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు పరమేష్ కే.పరమేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామాల్లో నూతన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు పీఆర్‌టీయూ టీఎస్ పెద్దకొత్తపల్లి మండల శాఖ వారిని సంఘంలోకి సాదరంగా ఆహ్వానిస్తూ, సభ్యత్వం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బాబురావు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.పరమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జి.ఉదయ భాస్కర్, సంఘ సీనియర్ సభ్యులు నూతన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విశాఖ ఎక్స్‌ప్రెస్ మరికల్ స్టేషన్‌లో ఆపాలని వినతి



నవతెలంగాణ-మరికల్

మరికల్ మీదుగా రాయచూర్ నుండి వెళ్తున్నటువంటి విశాఖ ఎక్స్‌ప్రెస్, మరికల్ రైల్వే స్టేషన్‌లో ఆపాలని శనివారం నారాయణపేట జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి నర్సన్ గౌడ్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ ఎంపీ డీకే.అరుణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరికల్ నుండి నారాయణపేట, కొండాపూర్, ఆత్మకూరు, సీసీ.కుంట, నర్వ, ధన్వాడ, వివిధ మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. రాయచూర్ నుండి బీజాపూర్ వెళ్ళేటువంటి ప్యాసింజర్ రైలు మహబూబ్‌నగర్ వరకు పొడగించగలరని, ఈ ప్రాంత ప్రజలు అత్యధికంగా మహారాష్ట్రకు ప్రయాణాలు చేస్తుంటారాని, మరికల్ మండల ప్రజలు రాయచూరు, యాదగిరి, వరకు వెళ్ళవలసి వస్తుందని తెలిపారు. రైలును మహబూబ్‌నగర్, దేవరకద్ర, మరికల్, మక్తల్ మీదుగా రాయచూరు నుండి రైలు ప్రయాణం జరిగేటట్టు చూడగలరని, ఈ ప్రాంత ప్రజలకు మహారాష్ట్రకు వెళ్లే సౌకర్యం సులభంత్రం అవుతుందని, నారాయణపేట జిల్లాకు ముఖ్యకూడలిగా ఉన్నటువంటి, మరికల్ రైల్వే స్టేషన్‌లో టికెట్ రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలనీ, ప్రయాణికుల సౌకర్యా ర్థం అందుబాటులో ఉండేటట్ల చర్యలు చేపట్టాలని కోరారు. నారాయణపేట జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నర్సన్ గౌడ్, తిరుపతి రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాజేష్ యాదవ్, వేణు, శ్రీరాం, విజయ్, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ తండ్రికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని సాతాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుందేళ్ళ పద్మ పరశురాముడు తండ్రి సరాయి బక్కన్న(జింకల బక్కన్న) గత కొంత కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారు. విషయం తెలిసిన జూపల్లి యువసేన తాలూకా శివ రాజేశ్వరరావు, యువ నాయకులు హైద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి వెళ్లి బాధితుని పరమార్శించి, మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామని కుటుంబ సభ్యులకు భరోసాను ఇచ్చారు.శివ రాజేశ్వరరావుకు యువక బృందానికి యువక బృందానికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట ఎస్.ఆంజనేయులు, కే.నగేష్, ఎస్,శేఖర్ తదితరులు ఉన్నారు.

బాధితుడికి మెరుగైన వైద్యం కోసం ఎల్ఓసీ

నవతెలంగాణ-బిజినేపల్లి



కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఇస్లావత్ హీర్యా నాయక్‌కు మెరుగైన చికిత్స కోసం శనివారం కుటుంబ సభ్యులకు రూ.3.50 లక్షల విలువైన ఎల్ఓసీ లెటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయంతో పాటు సత్వరమే చికిత్సలు అందించేందుకు సంబంధిత ఆస్పత్రి వర్గాలకు సమా చారం ఇచ్చే అండగా ఉంటున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో మెరుగైన వైద్యం చేయించుకోలేని పేదలందరికీ ప్రభుత్వం అండగా ఉండి కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స అందించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు గిరిజన నాయకులు ముడావత్ గోవింద్ నాయక్, రవీందర్ నాయక్, పాండు నాయక్‌లు కృతజ్ఞతలు తెలిపారు.

బలరాం మృతికి బీఆర్ఎస్ నాయకుల సంతాపం

నాగర్‌కర్నూల్ రూరల్ : జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడలో శనివారం తెల్లవారుజామున పాశం బలరాం(60) మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి కుమారుడు, బీఆర్ఎస్ యువ నాయకులు నాగం శశిధర్ రెడ్డి, కార్యకర్తలతో వెళ్లి బలరాం భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారని కుమారుడు పాశం భీముడు తెలిపారు. తన తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్న భీముడిని ఓదార్చి, పార్టీ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యం అన్నారు.

